# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 269 | బుధవారం 24-09 -2025 | పేజీలు : 12 | వెల-3


## ఆర్డీటీ రెన్యువల్ సాధిస్తాం: మంత్రి సవిత



'రాయలసీమ అభివ ృద్ధిలో రూరల్ డెవల్‌పమెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) కీలకపాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్య, వైద్య, మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో క ృషి చేస్తోంది' అని మంత్రి సవిత అన్నారు. మంగళవారం అమరావతి అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆమె మాట్లాడారు. 'వందేళ్ల నుంచి అనంతపురం జిల్లా అభివ ృద్ధికి ఆర్డీటీ దోహదపడుతోంది.



# సీఎం పర్యటన సందర్భంగా భారీ బహిరంగ సభ,

## మేడారం సీఎం టూర్ సూపర్ సక్సెస్, ఫలించిన మంత్రి సీతక్క కృషి,

**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23పల్లె వెలుగు** మేడారం అభివ ృద్ధి ప్రణాళిక కోసం మొదటి నుంచి సీతక్క పట్టుఅభివ ృద్ధి ప్రణాళికపై పూజారులను ఒప్పించడంలో కీలకపాత్ర, సచివాలయంలో వరుస సమీక్షలు, అన్ని శాఖల మధ్య సమన్వయం తీసుకురా వడంలో సీతక్క సక్సెస్‌స్వయంగా సీఎం ను మేడారంకు తీసుకురావడంలో సీతక్క సక్సెస్, మేడారం అభివ ృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించిన మొట్టమొదటి సీఎం రేవంత్ రెడ్డి ఆదివాసి గిరిజనుల ఎమ్మెల్యేలు ఎంపీలతో కలిసి రెండు గంటలకు పైగా మేడారం అభివ ృద్ధి ప్రణాళిక పై సీఎం సమీక్ష తల్లుల దర్శనం, పూజారుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం,

-మిగతా2లో

మేడారం అభివ ృద్ధి కోసం ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామన్న సీఎం హామీ, సమ్మక్క సారలమ్మ పూజారుల అభిప్రాయాలకు పెద్దపీట,మేడారం మహా జాతర లోపు యజ్ఞం లా పనులు కొనసాగించాలని సీఎం ఆదేశాలు,దగ్గరుండి పనులు పూర్తి చేసే బాధ్యతలు మంత్రులు పొంగులేటి, సీతక్కకు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి, అభివ ృద్ధి పనుల్లో స్థానిక ప్రజలంతా భాగస్వామ్యం తీసుకోవాలని పిలుపు,సభకు స్వఛ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు,సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీర్వాదంతోనే రాష్ట్రానికి సీఎం అయ్యానని రేవంత్ రెడ్డి ప్రకటనతో ప్రజల్లో హర్షం, రేవంత్ రెడ్డి పర్యటన మేడారం అభివ ృద్ధి కి నాంది పలికిందన్న స్థానికులు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతో

## డిప్యూటీ స్పీకర్ రఘురామపై సీఎం చంద్రబాబు సరదా వ్యాఖ్యలు



అసెంబ్లీలో నవ్వులు పూయించిన సీఎం చంద్రబాబు
డిప్యూటీ స్పీకర్‌పై సరదా వ్యాఖ్యలతో సందడి వాతావరణం
'అది మీకూ వర్తిస్తుంది అధ్యక్షా' అంటూ సీఎం చలోక్తి
ఆహారమే ఔషధమని ప్రజలకు ఆరోగ్య సూత్రాల వెల్లడి
ప్రతి ఒక్కరికీ రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా హామీ
రాష్ట్రంలో అందరికీ 41 రకాల వైద్య పరీక్షల నిర్వహణ

2లో

## నో అంకుల్.. ఓన్లీ బాలయ్య



### కావలి గ్రీష్మతో బాలకృష్ణసరదా సంభాషణ

'నో అంకుల్... ఓన్లీ బాలయ్య' అంటూ టీడీఎల్పీ కార్యాలయంలో సినీ నటుడు, ఎమ్మెల్యే బాలక ృష? సందడి చేశారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఆయన విరామ సమయంలో టీడీఎల్పీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందరరేగా టీడీపీ మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చి ఆయనతో ఫొటోలు దిగారు. 'నేను తొలిసారి అసెంబ్లీకి వచ్చాను. నన్ను ఆశీర్వదించండి అంకుల్' అని ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ... అడిగారు. బాలక ృష? నవ్వుతూ... 'నో అంకుల్.. ఓన్లీ బాలయ్య' అనడంతో నవ్వులు విరిశాయి.

2లో

## ఏపీకి పెట్టుబడుల వెల్లువ... దిగ్గజ కంపెనీలు రావడం ఖాయం: లోకేశ్

వివరాలు 2లో



శాసనమండలిలో స్వల్పకాలిక చర్చ
ప్రసంగించిన మంత్రి నారా లోకేశ్
గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచిందని విమర్శలు
విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకున్నామని వెల్లడి

## తీవ్ర ఆర్థిక సంక్షోభంలో బంగ్లాదేశ్!

2లో



# వైసీపీ పాలనలో ఆర్థిక ఉగ్రవాదం



కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు..
పీపీఏలను ఏకపక్షంగా రద్దు చేశారు
రాష్ట్ర పరువు కూడా పోగొట్టారు..
వెనకబడ్డ రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం
పెట్టుబడుల కోసం అహర్నిశలు కష్టపడుతున్నాం..
భారీ పరిశ్రమలు వస్తున్నాయ్
10.4 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నాం: మంత్రి లోకేశ్

2లో

# రాష్ట్రంపై 2 ఏరోస్పేస్ సంస్థల ఆసక్తి



చిన్న విమానాల తయారీ యూనిట్ స్థాపనకు మనో ఎయిర్‌క్రాఫ్ట్ సంసిద్ధత
విమానాల కంట్రోల్ సిస్టమ్స్, హార్డ్‌వేర్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు డలాస్ట్ సిద్ధం

2లో

ఏరోస్పేస్ రంగంలో ఉన్న అవకాశాలను మన రాష్ట్రం అందిపుచ్చుకుంటోంది. ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ, పాలసీలతో ఆ రంగంలో పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో చిన్న తరహా విమానాల తయారీ యూనిట్‌ను స్థాపించేందుకు మనో ఎయిర్‌క్రాఫ్ట్ సంసిద్ధత వ్యక్తం చేసింది. రెండు, మూడు సీట్ల సామర్థ్యం ఉన్న విమానాలను తయారు చేయడంలో కోయంబత్తూరుకు చెందిన ఆ సంస్థకు అనుభవం ఉంది. మంగళవారం సచివాలయంలో రోడ్ల భవనాలు, మౌలిక సదుపాయాల కల్పన శాఖ మంత్రి బీసీ

# పవన్ కల్యాణ్ కు అస్వస్థత



వైరల్ జ్వరంతో బాధపడుతున్న పవన్ కల్యాణ్
రెండు రోజులుగా అస్వస్థత

2లో

విశ్రాంతి తీసుకోవాలని సూచించిన వైద్యులు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. వైరల్ జ్వరంతో ఆయన బాధపడుతున్నారు. గత రెండు రోజులుగా ఆయన జ్వరంతో ఇబ్బందిపడుతున్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ... ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్నారు. ఈరోజు ఆయనకు జ్వరం మరింత పెరిగింది. దీంతో ఆయన వైద్యులను సంప్రదించారు. ఉప ముఖ్యమంత్రికి వైద్యులు మెడికల్ టెస్టులు నిర్వహించారు. జ్వరం నుంచి కోలుకోవడానికి మందులు ఇవ్వడంతో పాటు...

విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అధికారిక కార్యక్రమాలను రెండు, మూడు రోజుల పాటు వాయిదా వేసుకోవాలని డిప్యూటీ సీఎంకు సూచించారు

# వైసీపీ పాలనలో ఆర్థిక ఉగ్రవాదం

వైసీపీ పాలన కాలంలో రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచిందని మంత్రి లోకేశ్ అన్నారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలను వెళ్లగొట్టారని మండిపడ్డారు. నాటి పాలకుల కారణంగా ఆర్థిక అనిశ్చితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పెట్టుబడుల ఆకర్షణకు మెరుగైన పాలసీలు తీసుకొచ్చామని చెప్పారు. ఇతర రాష్ట్రాలతో పోటీపడే స్థాయికి రాష్ట్రాన్ని తెచ్చామన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రస్తుత పరిస్థితిపై శాసనమండలిలో మంగళవారం స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందరరేగా లోకేశ్ మాట్లాడుతూ.. "2019లో ప్రభుత్వం మారాక ఆర్థిక ఉగ్రవాదం నడిచింది. దీనివల్ల ఆర్థిక అనిశ్చితి ఏర్పడింది. ఏపీ భవిష్యత్తును నాశనం చేస్తున్నారని, టెర్రరిజం అని జగన్‌ను ఉద్దేశించి ఇనోసీస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాసపాయ్ అన్నారు. పెట్టుబడిదారుల సెంటిమెంట్ ఎలా వీక్ అయ్యిందో చెప్పేందుకు ఇదొక ఉదాహరణ. అప్పట్లో అమర్‌రాజా, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, రిలయన్స్ ఎలక్ట్రానిక్స్, కాండ్యూయెంట్, జాకీ లాంటి సంస్థలు పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి. ఏకపక్షంగా పీపీఏల రద్దు వల్ల విద్యుత్‌శాఖపై రూ.10వేల కోట్ల భారంపడింది. సింగపూర్ ప్రభుత్వంతో మాట్లాడకుండా ఏకపక్షంగా ఒప్పందాలు రద్దు చేయడం వల్ల దేశం నష్టపోయింది. అంతేకాదు మన పరువూ పోయింది. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రం 30 ఏళు వెనక్కివెళ్లిపోయింది.

**రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభించాం** గత ప్రభుత్వ ఆర్థిక ఉగ్రవాదంవల్లే రాష్ట్ర ప్రజలు 94శాతం సీట్లు ఇచ్చి గెలిపించారు. అధికారంలోకి వచ్చాక రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ ప్రారంభించాం. 25 ప్రపంచ స్థాయి పాలసీలు తీసుకువచ్చాం. ఇప్పటికి రూ. 10.4 లక్షల కోట్ల పెట్టుబడుల కోసం 340 ఎంవోయూలు కుదుర్చుకున్నాం. మరో 3 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలో జూమ్ కాల్ ద్వారా ఆదిత్య మిట్టల్‌ను సంప్రదించి పెట్టుబడులు పెట్టాలని కోరా. ఆ ఫైల్ సీఎం స్వయంగా ప్రధాని వద్దకు తీసుకెళ్లి మూడుసార్లు మాట్లాడారు. నవంబరులో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తాం. 2029 నాటికి మొదటి వాణిజ్య ఉత్పత్తి కూడా జరగబోతోంది. బీపీసీఎల్, ఎన్టీపీసీ వంటి భారీ సంస్థలు వస్తున్నాయి. ప్రకాశంలో రిలయన్స్ సీబీజీ ప్రాజెక్టు తీసుకొచ్చాం. ఐటీ ఎలక్ట్రానిక్స్‌లో టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, ఐబీఎం క్వాంటమ్ వ్యాలీ వంటివి వస్తున్నాయి. పునరుత్పాదక ఇంధనంలో రెన్యూ, టాటా పవర్, ప్రీమియర్ ఎనర్జీ, వారీ వస్తున్నాయి. ఐటీ కంపెనీలకు రూపాయికే భూములు ఎందుకు ఇవ్వాలని జగన్ అడుగుతున్నారు. ప్రిజనరీకి, విజనరీకి తేడా ఉంటుంది. టీసీఎస్ విశాఖలో ప్రత్యక్షంగా 25 వేల ఉద్యోగాలు కల్పిస్తుంది. ఇంకోనెల ఆగితే మరో కంపెనీ వస్తుంది. మా లక్ష్యం విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పన. మేం సింగపూర్ వెళ్తే.. ఏపీలో త్వరలో ప్రభుత్వం మారిపోతోందని పెట్టుబడులు పెట్టవద్దని వైసీపీ నేతలు ఈ మెయిల్స్ పెట్టే పరిస్థితికి దిగజారారు. గత 4నెలల్లో ఏపీ జీడీపీ భారీగా పెరిగింది. 2.4ట్రిలియన్ డాలర్ ఎకానమీ మా లక్ష్యం. ఇందుకు 15% వృద్ధిరేటు రావాలి. దీనికోసం అహర్నిశలు కష్టపడుతున్నాం" అని అన్నారు.

**ఫీజు బకాయిలపై చర్చకు సిద్ధమా?**

రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై మంగళవారం శాసనమండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. సభ ప్రారంభం కాగానే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ మోషేన్‌రాజు తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. అయినా వైసీపీ సభ్యులు చర్చకు పట్టుబట్టడంపై మంత్రి లోకేశ్ మాట్లాడుతూ 'ఇంత సీరియస్ విషయమైతే బీఏసీలో పెట్టాలి. గత ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ.4వేల కోట్ల బకాయులు పెట్టారు. మళ్లీ వాళ్లే బకాయిల గురించి మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1,200కోట్లు విడుదల చేశాం. పెండింగ్‌లో ఉన్న రూ.1,400కోట్లు వచ్చే 3నెలల్లో విడుదల చేస్తాం. రూ.4వేల కోట్లు బకాయి పెట్టిపోయిన మీరు.. ఇప్పుడు బకాయిల గురించి మాట్లాడితే ఎలా?' అంటూ మండిపడ్డారు. వాయిదా తీర్మానాన్ని తిరస్కరించాక వాదులాట ఏమిటంటూ చైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. 'మీ హయాంలో బకాయిలు పెట్టినందునే ఎజెండాలోకి తేలేదు. చర్చ జరగాలనుకుంటే.. చైర్మన్‌తో మాట్లాడి ఎజెండాలో పెట్టి ఉంటే.. సమాధానం చెప్పడానికి మేం సిద్ధంగా ఉన్నాం. గత సమావేశాల్లో విద్యా రంగంపై చర్చ పెడితే బహిష్కరించారు. ఇప్పుడైనా సరైనా ఫార్మాట్‌లో వస్తే.. చర్చకు నేను సిద్ధంగా ఉన్నా' అని లోకేశ్ స్పష్టం చేశారు.

# రాష్ట్రంపై 2 ఏరోస్పేస్ సంస్థల ఆసక్తి

-మొదటి పేజి తరువాయి

జనార్దనరెడ్డిని మనో ఎయిర్‌క్రాఫ్ట్ సర్వీసెస్ ప్రతినిధి వి?ఘ్నేష్ కలిశారు. టూ సీటర్, త్రీసీటర్ సామర్థ్యంతో చిన్న విమానాలను తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. డీపీఆర్‌ను సమర్పిస్తే పరిశీలించి ఆమోదం తెలిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందరరేగా మంత్రి తెలిపారు.

**మంత్రిని కలిసిన డలాఫ్ట్ ప్రతినిధులు** రాష్ట్రంలో సంస్థను స్థాపించేందుకు చెన్నై కేంద్రంగా పనిచేసే డలాఫ్ట్ ఏరోస్పేస్ కూడా సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈమేరకు ఆ సంస్థ ప్రతినిధులు దినేశ్, నరేశ్ సచివాలయంలో మంత్రి బీసీ జనార్దనరెడ్డిని కలిసి చర్చించారు. ఫ్లైట్ డైనమిక్స్, కంట్రోల్ సిస్టమ్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ రూపకల్పనలో తమకు అనుభవం ఉందని మంత్రికి సంస్థ ప్రతినిధులు వివరించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ వినియోగం, ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రికి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థ నాయకత్వంపై నమ్మకంతో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయని ఈ సందరరేగా మంత్రి జనార్దనరెడ్డి చెప్పారు. సుస్థిర ప్రభుత్వం, బలమైన నాయకత్వం కారణంగా రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం పూర్తి బాసటగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో రాష్ట్రం ఏరోస్పేస్ హబ్‌గా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఏవియేషన్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ సంస్థలు ఆసక్తిని చూపడంపై మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

# నో అంకుల్.. ఓన్లీ బాలయ్య

అఖండ-2 విడుదల ఎప్పుడని వారు ప్రశ్నించగా.. 'ఈ నెల 25న తమ్ముడు పవన్ కల్యాణ్ సినిమా విడుదలవుతోంది. అది బాగా ఆడాలని కోరుకుంటున్నా. ఆ తర్వాత మా సినిమా డిసెంబరు 5న విడుదలవుతుంది.' అని అన్నారు. అరకు కాఫీకి ప్రచారం కల్పించాలని మంత్రి సంధ్యారాణి కోరగా బాలకృష? సానుకూలంగా స్పందించారు.

**అయోమయంలో వైసీపీ ఎమ్మెల్సీలు: లోకేశ్** టీడీఎల్పీలో ఉన్న బాలకృష?ను మంత్రి లోకేశ్ వచ్చి పలుకరించారు. అనంతరం అక్కడే ఉన్న మీడియాతో ఆయన మాట్లాడారు. 'శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుతున్నారు. జీఎస్టీ అంశంపై వారి పార్టీ అధినేతకు, నాయకులకు మధ్య సమన్వయం లేకపోవడం ఆ పార్టీ పరిస్థితికి అద్దం పడుతోంది' అని లోకేశ్ అన్నారు.

# సీఎం పర్యటన సందర్భంగా భారీ బహిరంగ సభ,





అంబరాన్ని అంటిన సంబరాలు. మంత్రి సీతక్క మరియు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులకు, ఎంపీ లకు,ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీ లకు కార్పొరేషన్ చైర్మన్ లకు ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**బహిరంగ సభలో మంత్రి సీతక్క** జై సమ్మక్క సారలమ్మ తల్లి మరో వెయ్యేళ్ళ పాటు మన దేవతల కీర్తి నిలిచిపోయేలా అభివృద్ధి పనులు చేపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు,మేడారం అభివృద్ధి కోసం ఇప్పటివరకు ఈ ముఖ్యమంత్రి కూడా ఇక్కడికి రాలేదు,ఆదివాసి ఆచారాలు సాంప్రదాయాల ప్రకారం నిర్మాణాలు చేపట్టేందుకు స్వయంగా రేవంత్ రెడ్డి ఇక్కడికి రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం.సమ్మక్క సారలమ్మ తల్లుల త్యాగాలు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా మేడారం అభివృద్ధి ప్రణాళిక ను సీఎం ఖరారు చేశారు. ఈరోజు నా జన్మ ధన్యమైన రోజు.అధికార హోదాలో మేడారం జాతరను నిర్వహించుకునే అవకాశం కల్పించాలని ఆ తల్లులకు మొక్కుకున్న ఆ తల్లుల దీవెనతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. నాకు మంత్రిగా సేవ చేసే అవకాశం దక్కింది వెయ్యేల పాటు మేడారం కీర్తి నిలిచిపోయేలా అభివృద్ధి చేపట్టాలని సీఎంకు విజ్ఞప్తి చేయాలనుకున్న కానీ నేను అడగకముందే సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ముందుకు వచ్చి మేడారం గుడిని అభివృద్ధి చేస్తామని చెప్పారు అడగగానే అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చారు,ఇంతకంటే గొప్ప అవకాశము, అదృష్టము మరొకటి ఉండదుసమ్మక్క సారలమ్మ గుడి బాగుంటే ప్రజలంతా బాగుంటారు మన దేవతలు సమ్మక్క సారలమ్మ తల్లుల దీవెన సకల జనుల మీద ఉంటుంది అదే సంకల్పంతో రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ గా ఇక్కడినుంచి పాదయాత్ర మొదలుపెట్టారు తల్లుల దీవెనలతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు ముఖ్యమంత్రి హోదాలో సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి కోసం సీఎం రావడం ఇక్కడి ప్రజల అదృష్టం.ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ఇక్కడి ప్రజలంతా సహకరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తున్నఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజ సూర్య ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బనోత్ రవి చందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# డిప్యూటీ స్పీకర్ రఘురామపై సీఎం చంద్రబాబు సరదా వ్యాఖ్యలు

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో మంగళవారం ఓ అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ఒక్క సరదా వ్యాఖ్యతో సభ నవ్వులతో నిండిపోయింది. వైద్యారోగ్య శాఖపై జరుగుతున్న చర్చలో ఆయన చేసిన చమత్కారానికి డిప్యూటీ స్పీకర్‌తో సహా సభ్యులందరూ పగలబడి నవ్వారు.వైద్యారోగ్య శాఖపై చర్చకు సమాధానమిస్తూ సీఎం చంద్రబాబు ప్రజల ఆహారపు అలవాట్ల గురించి మాట్లాడుతున్నారు. "మనిషి ఆయుర్దాయం 120 ఏళ్లు. కానీ మనం 40 ఏళ్లకే 120 ఏళ్లకు సరిపడా ఆహారాన్ని తినేస్తున్నాం" అని చెబుతూ, ఒక్కసారిగా సభను అధ్యక్ష స్థానం నుంచి నడిపిస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష?రాజు వైపు చూశారు. నవ్వుతూ.. "అధ్యక్షా, ఇది మీకు కూడా వర్తిస్తుంది!" అనడంతో సభలో ఒక్కసారిగా నవ్వులు విరిశాయి. ఈ అనూహ్యమైన వ్యాఖ్యకు డిప్యూటీ స్పీకర్ కూడా నవ్వు ఆపుకోలేకపోయారు.గతంలో కొందరు పోలీసులు పొట్టలు పెంచుకోవడం చూసి, తగ్గించుకోమని వాళ్లకు స్పష్టం చేశానని చంద్రబాబు వెల్లడించారు. అంతేకాదు, తన వైద్యులు కూడా ఇలాగే కనిపించారని... దాంతో, "డాక్టర్లే పేషెంట్లయితే ఎలా? డాక్టరుగా నువ్వు నాకు ట్రీట్ మెంట్ ఇవ్వడం కాదు, ముందు నీకు నువ్వు ట్రీట్ మెంట్ ఇచ్చుకో." అని చెప్పేవాడ్నని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. ఈ సరదా సంభాషణ అనంతరం చంద్రబాబు ఆరోగ్య పరిరక్షణపై కీలక ప్రసంగం చేశారు. "ఆహారమే ఔషధం, మన వంటగదే ఓ ఫార్మసీ" అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. అనారోగ్యాలకు అతిగా తినడమే ప్రధాన కారణమని, తాను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎప్పుడూ సెలవులు తీసుకోకపోవడానికి క్రమశిక్షణతో కూడిన జీవనశైలే కారణమని తెలిపారు. ప్రజలు తమ జీవనవిధానంలో మార్పులు చేసుకోవాలని, ఉప్పు, పంచదార, నూనె వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించాలని సూచించారు. రోజుకు 8 గంటల ప్రశాంతమైన నిద్ర అవసరమని నొక్కిచెప్పారు.రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రతి పౌరుడి ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేసి, ఒక్కొక్కరికీ 41 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ రికార్డును సిద్ధం చేస్తామని ప్రకటించారు. దీనితో పాటు రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తున్నామని సీఎం వెల్లడించారు. ఆసుపత్రుల్లో చికిత్స ఖర్చుల కంటే గదుల అద్దెలే భారంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# తీవ్ర ఆర్థిక సంక్షోభంలో బంగ్లాదేశ్!

పొరుగు దేశం బంగ్లాదేశ్ చరిత్రలోనే అత్యంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. భారీ ఎత్తున పేరుకుపోయిన మొండి బకాయిలతో దేశ బ్యాంకింగ్ రంగం కుప్పకూలే స్థితికి చేరగా, నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌ఐ) దివాలా అంచున నిలిచాయి. మరోవైపు, స్టాక్ మార్కెట్లో నమోదైన అనేక కంపెనీల షేర్లు వాటి ముఖ విలువ కంటే తక్కువకు పడిపోయాయి. ఆసియాలోనే అత్యధిక మొండి బకాయిలు బంగ్లాదేశ్‌లోనే ఉన్నాయని ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) ఇటీవలే నివేదించడం అక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది. బంగ్లాదేశ్ బ్యాంక్ తాజా గణాంకాల ప్రకారం, వాణిజ్య బ్యాంకుల మొండి బకాయిలు జూన్ నాటికి దాదాపు 6 లక్షల కోట్ల టాకాలుగా ఉన్నాయి. దీనికి అదనంగా, మరో 3.18 లక్షల కోట్ల టాకాల రహస్య బకాయిలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మొత్తం పంపిణీ చేసిన రుణాలలో 20.2 శాతం మొండి బకాయిలుగా మారాయి. ఇది గతేడాదితో పోలిస్తే 28 శాతం అధికం. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ బ్యాంకింగ్ వ్యవస్థ ఆసియాలోనే అత్యంత బలహీనంగా ఉందని ఏడీబీ పేర్కొంది. బలహీనమైన నియంత్రణ, రాజకీయ జోక్యం, అవినీతి ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. "రాజకీయ జోక్యం ఆగి, న్యాయవ్యవస్థను బలోపేతం చేసే వరకు ఈ సమస్య పరిష్కారం కాదు" అని సౌత్ ఏషియన్ నెట్‌వర్క్ ఆన్ ఎకనామిక్ మోడలింగ్ (శామ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సెలమ్ రైహాన్ అన్నారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. తీవ్ర నష్టాల్లో ఉన్న ఐదు ఇస్లామిక్ బ్యాంకులను (ఫస్ట్ సెక్యూరిటీ, సోషల్ ఇస్లామీ, గ్లోబల్ ఇస్లామీ, యూనియన్, ఎగ్జిమ్ బ్యాంక్) కలిపి "యునైటెడ్ ఇస్లామీ బ్యాంక్" అనే కొత్త ప్రభుత్వ రంగ బ్యాంకుగా ఏర్పాటు చేయాలని నిర?యించింది. ఈ బ్యాంకుల మొండి బకాయిలు 48 నుంచి 98 శాతం వరకు ఉన్నాయి. వీటిని ఆదుకునేందుకు ప్రభుత్వం కనీసం 20,000 కోట్ల టాకాలను మూలధనంగా అందించనుంది. మరోవైపు, ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిస్థితి కూడా దయనీయంగా ఉంది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో, టాప్ 20 ఎగవేతదారుల నుంచి కేవలం 219 కోట్ల టాకాలను మాత్రమే రికవరీ చేయగలిగారు. బ్యాంకింగ్ రంగ సంక్షోభం ప్రభావం నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలపై మరింత తీవ్రంగా ఉంది. 20 సంస్థల మొండి బకాయిలు 21,462 కోట్ల టాకాలుగా ఉన్నాయి, ఇది వాటి మొత్తం రుణాల్లో 83 శాతం. వీటిలో తొమ్మిదింటిని మూసివేయాలని సెంట్రల్ బ్యాంక్ సిఫార్సు చేసింది. డిపాజిటర్లకు డబ్బు తిరిగి చెల్లించలేని స్థితిలో అనేక సంస్థలు ఉండటంతో ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. స్టాక్ మార్కెట్ కూడా దాదాపు 38 శాతం క్షీణించింది. ఢాకా స్టాక్ ఎక్స్ఛేంజ్ (డీఎస్ఈ) ప్రకారం, లిస్ట్ అయిన 397 కంపెనీలలో 98 కంపెనీల షేర్లు వాటి ముఖ విలువ కంటే తక్కువ ధరకు ట్రేడ్ అవుతున్నాయి. బలహీనమైన కంపెనీలను మార్కెట్ నుంచి తొలగించి, బలమైన వాటిని ప్రోత్సహించాలని డీఎస్ఈ బ్రోకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సైఫుల్ ఇస్లాం అభిప్రాయపడ్డారు.




## ఏపీకి పెట్టుబడుల వెల్లువ...

## దిగ్గజ కంపెనీలు రావడం ఖాయం: లోకేశ్

ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో 'ఆర్థిక ఉగ్రవాదం' నడిచిందని, ప్రభుత్వ విధానాల కొనసాగింపు లేకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ 30 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగ కల్పన, విశాఖ స్టీల్ ప్లాంట్ భవిష్యత్తుపై శాసనమండలిలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఆయన సవివరంగా తెలియజేశారు. ఈ సందరరేగా, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మండలి ఏకగ్రీవంగా ఆమోదించింది.

**ఐదేళ్లు.. ఆర్థిక ఉగ్రవాదం** 2019లో ప్రభుత్వం మారిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణం పూర్తిగా దెబ్బతిన్నదని లోకేశ్ ఆరోపించారు. "ఏకపక్షంగా పీపీఏలను రద్దు చేయడం, పరిశ్రమలను వేధించడంతో రాష్ట్రంలో ఆర్థిక అనిశ్చితి ఏర్పడింది. దీన్ని చూసి ఇనోసీస్ వ్యవస్థాపకుడు మోహన్ దాస్ పాయ్ వంటి వారు సైతం ఇది 'ఎకనామిక్ టెర్రరిజం' అని వ్యాఖ్యానించారు. అమర్ రాజా వంటి సంస్థను కాలుష్యం పేరుతో వేధించి, పక్క రాష్ట్రానికి తరిమేశారు. దీనివల్ల రాష్ట్రం రూ.10,000 కోట్ల పెట్టుబడితో పాటు, పదివేల ఉద్యోగాలను కోల్పోయింది. లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జాకీ వంటి ఎన్నో సంస్థలు ఏపీని వదిలి వెళ్ళిపోయాయి. సింగపూర్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసి దేశ పరువు తీశారు" అని లోకేశ్ విమర్శించారు.

**విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యం** "ఐటీ కంపెనీలకు రూపాయికి ఎందుకు భూములు ఇవ్వాలని జగన్ మాట్లాడుతున్నారు. ప్రిజనరీ, విజనరీకి తేడా ఉంటుంది. ఒక్క టీసీఎస్ విశాఖలో ప్రత్యక్షంగా 25వేల ఉద్యోగాలు కల్పిస్తోంది. దీనివల్ల ఏడాదికి రూ.12 వేల కోట్ల నుంచి రూ.15వేల కోట్ల వరకు ఎకనమిక్ యాక్టివిటీ జరుగుతుంది. కాగ్నిజెంట్, గూగుల్.. ఇంకో నెల ఆగితే మరో కంపెనీ వస్తుంది. మా లక్ష్యం విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పన. ఆ కమిట్ మెంట్ తో పనిచేస్తున్నాం. అందుకే బాబు గారిని విజనరీ అంటారు" అని లోకేశ్ వివరించారు.

**డీఎస్సీ అంటే టీడీపీ.. టీడీపీ అంటేనే డీఎస్సీ** "డీఎస్సీ అంటే టీడీపీ... టీడీపీ అంటేనే డీఎస్సీ! 90శాతం ఉపాధ్యాయులు తెలుగుదేశంలో నియమితులైన వారే. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం. డీఎస్సీపై 106 కేసులు వేశారు. మేం ఎక్కడా బెదరలేదు. మేం సింగపూర్ వెళితే.. ఏపీలో త్వరలో ప్రభుత్వం మారిపోతోందని, పెట్టుబడులు పెట్టవద్దని వైసీపీ నేతలు ఈ-మెయిల్ పెట్టే పరిస్థితి. గడిచిన నాలుగు నెలల్లో ఏపీ జీఎస్టీ గ్రోత్ రేట్ 20 శాతం. ఎకనామిక్ యాక్టివిటీ పికప్ అయింది. మూమెంటమ్ స్టార్ట్ అయింది. పెట్టుబడులు వస్తున్నాయి. ఎకనామిక్ ఇంజన్ మేం కష్టపడి రివైజ్ చేశాం. 20శాతంతో మేం ఆనందపడటం లేదు. ఇంకా చేయాలి. మా లక్ష్యం 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయాలి. ఇందుకు 15శాతం వృద్ధిరేటు రావాలి. ఇందుకోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. జీఎస్టీ గ్రోత్ రేట్ లో తమిళనాడు నెం.1. వారిని చూసి అసూయ పడుతున్నా" అని అన్నారు.

**కియా రాకతో మారిన అనంతపురం ముఖచిత్రం** 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలను తీసుకురావడానికి ఎంత కష్టపడ్డామో లోకేశ్ గుర్తుచేశారు. "ఒక కంపెనీని తీసుకురావాలంటే వారి గడప తొక్కాలి, ఒప్పించాలి. తమిళనాడుతో పోటీపడి కియా మోటార్స్‌ను అనంతపురానికి తీసుకొచ్చాం. కరవు నేలల్లో కార్ల తయారీ పరిశ్రమను నెలకొల్పాం. కియా రాకముందు అనంతపురం తలసరి ఆదాయం రూ.70 వేలు ఉంటే, పరిశ్రమ వచ్చాక అది రూ.2.30 లక్షలకు పెరిగింది. ఒకే ఒక్క పరిశ్రమ ఒక జిల్లా రూపురేఖలను ఎలా మారుస్తుందో చెప్పడానికి కియానే నిదర్శనం. యువగళం పాదయాత్రలో కలిసిన దీప అనే సోదరి, కియా అనుబంధ పరిశ్రమలో పనిచేస్తూ నెలకు రూ.40 వేలు సంపాదిస్తున్నానని చెప్పినప్పుడు కలిగిన ఆనందం మరువలేనిది" అని లోకేశ్ వివరించారు.

**పెట్టుబడులకు రెడ్ కార్పెట్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించేందుకు 'పునర్నిర్మాణం' ప్రారంభించామని లోకేశ్ తెలిపారు. "25 ప్రపంచ స్థాయి పాలసీలను తీసుకొచ్చాం. మాకు ప్రూవెన్ ట్రాక్ రికార్డ్ ఉన్న చంద్రబాబు గారి నాయకత్వం ఉంది. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మంత్రంతో పనిచేస్తున్నాం. ప్రతిపాదన వచ్చిన మూడు రోజుల్లోనే అనుమతులు ఇస్తున్నాం. గడిచిన 17 నెలల్లోనే రూ.10.4 లక్షల కోట్ల పెట్టుబడులకు 340 ఒప్పందాలు కుదుర్చుకున్నాం. మరో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు లైన్‌లో ఉన్నాయి" అని ఆయన స్పష్టం చేశారు. నవంబర్‌లో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నామని, 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభమవుతుందని లోకేశ్ ప్రకటించారు. "గూగుల్ డేటా సెంటర్ కోసం విశాఖలో నేనే స్వయంగా డ్రైవ్ చేసుకుని అధికారులను తీసుకెళ్లి భూమి చూపించాను. కేంద్రంతో మాట్లాడి పన్ను రాయితీలు సాధించాం. టాటా గ్రూప్, కాగ్నిజెంట్, రిలయన్స్ వంటి సంస్థలు రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించడమే మా లక్ష్యం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కీలక తీర్మానం** విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరగదని మంత్రి లోకేశ్ సభకు హామీ ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు చొరవ తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తు ఉజ్వలంగా ఉందని, యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు.



# న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు.

## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయస్థానం తీర్పుతో న్యాయం జరిగెన

**పల్లె వెలుగు నంద్యాల.** అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని న్యాయస్థానం తీర్పు ఇచ్చి మూడు నెలలు అవుతున్న ఇప్పటివరకు బాధితులు ఎటువంటి పరిహారం చెల్లించలేదని, అగ్రిగోల్డ్ డబ్బులు కట్టి నష్టపోయిన బాధితులకు ఇప్పటివరకు ప్రభుత్వం న్యాయం చేయకపోవడం విచారకరమని ముస్లిం హక్కుల పోరాట సమితి కర్నూల్ నంద్యాల ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్, ఉమ్మడి జిల్లాల జిల్లా అధ్యక్షులు కరాటే మా భాష ఒక పత్రిక ప్రకటనలో విమర్శించారు. లక్షలాదిమంది ఖాతాదారులకు చెల్లించవలసి ఉన్న సొమ్మును చెల్లించడంలో విఫలమైన అగ్రిగోల్డ్ సమస్త పై న్యాయం కోసం పోరాడుతున్న బాధితులకు న్యాయం చేసేందుకు అగ్రిగోల్డ్ సంస్థకు చెందిన దాదాపు 390 కోట్ల ఆస్తులను విక్రయించి బాధితులకు వారి సొమ్ము అందించ వలసిందిగా న్యాయస్థానం లిఈడిలిను ఆదేశించి మూడు నెలలు దాటిన దీనిపై బాధితులకు ఎంతవరకు ఎటువంటి లబ్ధి చేకూరాలేదని ముస్లిం హక్కుల పోరాట సమితి నంద్యాల కర్నూలు ఉమ్మడి జిల్లాల గౌరవ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు కరాటే మా భాష అన్నారు. ఆస్తుల విక్రయం కొరకు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి కమిటీలను ఏర్పరచి ఆయా కమిటీల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విక్రయించి బాధితులకు న్యాయం చేయవలసి ఉండగా, కొన్ని లక్షల మంది వేలకోట్ల రూపాయలు దశాబ్ద కాలంగా అందక అనేక విధాలుగా ఇబ్బందులు పడి, పోరాటాలు చేసిన, చివరికి న్యాయస్థానం ఆదేశించిన ఇంతవరకు ఎటువంటి ప్రయోజనం లబ్ధిదారులకు చేకూరలేదని అన్నారు . ఉచిత పథకాలపై ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధలో కొంత భాగం కష్టపడిన సొమ్మును



ఇవ్వవలసిందిగా కోరుతున్న అగ్రిగోల్డ్ బాధితులపై చూపి, లక్షలాది బాధ్యత కుటుంబాలకు త్వరితంగా వారి సొమ్మును అందించేలా రాష్ట్ర ప్రభుత్వం క ృషి చేయాలని సయ్యద్ ఇక్బాల్, కరాటే మా భాష డిమాండ్ చేశారు.

# శ్రీశ్రీశ్రీ మాత అంభా భవాని దేవాలయంలో దసరా సంబరాలు

## ముఖ్య అతిథిగా హాజరైన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ కమ్మరి పార్వతమ్మ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సింగిల్ ట్యాంక్ ఏరియా: నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీ, సింగిల్ ట్యాంక్ ఏరియాలో ఉన్న శ్రీశ్రీశ్రీ మాత అంభా భవాని దేవాలయం దసరా నవరాత్రి ఉత్సవాలతో శోభాయమానంగా వెలిగింది. ఈరోజు శ్రీ సోమవంశ సహస్రార్జున క్షత్రియ (ఖత్రి) సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివ ృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కమ్మరి పార్వతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమ్మవారి మూలవిరాట్ కు ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి జనార్ధన్ ఆచారి, 37వ వార్డు ఇన్‌ఛార్జి సుతారు రాఘవేంద్ర, సంఘం అధ్యక్షులు కమలాపురం వెంకటనారాయణ, జనసేన గోపాల్ తదితరులు పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ వేడుకల విజయానికి శ్రీ సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ సభ్యులు ఎంతగానో క ృషి చేశారు. ఈ సందరరేగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు శ్రీమతి కమ్మరి పార్వతమ్మ తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.



# జీఎస్టీ పేరుతో దేశ ప్రజలను మోసం చేసిన బిజెపి ప్రభుత్వం.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** జీఎస్టీ పేరుతో దేశ ప్రజలను బిజెపి ప్రభుత్వం మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య బిజెపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము జిఎస్టి తగ్గించామని చెప్పి ఒక సంబరాలు జరుపుకోవడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు . కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వము 2017లో ఈ యొక్క జీఎస్టీని అమలులోకి తీసుకురావడం జరిగింది. ఈ జిఎస్టి తీసుకువచ్చి పెద్ద నోట్లను కూడా రద్దు చేయడము ఆ రోజు నుంచి నేటి వరకు జిఎస్టి వల్ల పేద ప్రజలు వారి యొక్క జీవనోపాదం , ఈ జీవనాధారం కరువైంది అని చెప్పక తప్పడం లేదు. ఎందుకంటే ఈ మధ్యకాలంలో పేదవారు ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాలంటే గత ప్రభుత్వం గత ప్రభుత్వాల్లో ప్రధానమంత్రి మన్మోహన్ డాక్టర్ మన్మోహన్ సింగ్ 2014వ సంవత్సరంలో ఈ యొక్క బంగారు తులం 35 వేల నుంచి 40 వేల వరకు ఉండేదని తెలిపారు . నేడు లక్ష 14,000 వేలు ఉందని, ఈరోజు ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాలంటే భారతదేశంలో ఉన్న ప్రజలు చాలా ఇబ్బందులు పడక తప్పడం లేదని అన్నారు. ఎందుకంటే ఈ బంగారం మీద జిఎస్టి లేదు అలాగే డీజిల్ ,పెట్రోల్ ధరలు పెంచడం కూడా జరిగింది కానీ నేడు ఈ యొక్క భారతదేశంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం నాయకులు గాని బిజెపి ప్రభుత్వం నాయకులు గాని సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. జిఎస్టి తగ్గించిందని కానీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామ ని అడుగుతున్నాము అలాగే అలాగే నరేంద్ర మోడీ ని సూటిగా కాంగ్రెస్ పార్టీగా ప్రశ్నిస్తున్నాము మీరు ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని ఉంచి ఏ రాష్ట్రంలో అయితే ఎలక్షన్లో వస్తున్నాయో ఆ టైంలో మాత్రమే జిఎస్టి మతికి వస్తుందని అన్నారు .మీకు ఆ టైంలో జిఎస్టి ఆ రాష్ట్రంలో గాని మిగతా రాష్ట్రాల్లో గాని తగ్గించుకుంటూ వచ్చి ఆ ఎలక్షన్లు అయిపోయిన మరుసటి రోజు నుంచే మరలా జీఎస్టీ పెడుతున్నారని విమర్శించారు. ఇలాంటి ధర్నాలో మా యొక్క యువ నాయకుడు రాహుల్ గాంధీ ఈ యొక్క జిఎస్టిని గబ్బర్ సింగ్ టాక్స్ గా అభివరి?ంచడం జరిగిందని తెలిపారు. ప్రతిపక్షాలు అన్నీ ఒక తాటి మీదికి వచ్చి జిఎస్టి తగ్గించాలని చెప్పినప్పుడు తగ్గించకపోవడం ఈరోజు ఉడతా భక్తిగా కొన్ని నిత్యవసర వస్తువుల మీద టీవీ, సెల్లుల మీద కొన్ని కొన్ని మందుల మీద అరకొరగా జిఎస్టి తగ్గిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తూ మీ పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు . రేపు



రాబోవు బీహార్ ఎలక్షన్లలో ప్రజలు మీకు ఓటమిచ్చింది ఓటమి రుచి చూపిస్తారని చెప్పి తెలియజేసుకుంటున్నాము. అలాగే మీ ప్రభుత్వం గానీ ఈ ఆంధ్రప్రదేశ్లో ఉన్న కూటమి ప్రభుత్వం గానీ విఫలం చెందిందని చెప్పి చెప్పడానికి నేను చాలా గర్వంగా తెలియజేసుకుంటున్నాము. ఇప్పటికైనా గాని ఈ యొక్క కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గాని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పి దాసరి చింతలయ టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అలాగే జిల్లా ఉపాధ్యక్షులు అభ్యర్థి అబ్రహం, సలాం, అహ్మద్ , ఎస్ వై డి ప్రసాద్, ఇబ్రహీం, ఇలియాస్ మొదలగు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# నంద్యాల రూరల్ తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీవాణి.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల మండల రూరల్ తాసిల్దార్ గా శ్రీవాణి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మండల తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు అర్బన్ తాసిల్దారుగా బాధ్యతలు పట్టారు. ఎస్ ఆర్ బి సి లో విధులు నిర్వహిస్తున్న శ్రీవాణి ని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నంద్యాల రూరల్ తాసిల్దారుగా బదిలీ చేశారు. ఈ సందరరేగా తాసిల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు. పరిష్కారం కాని సమస్యలు ఏవైనా ఉంటే ఉన్నత అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని అన్నారు. రైతులు ఏమైనా భూమి సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకురావాలని అన్నారు.



# నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ డిజిటల్ అరెస్టు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించన.

## ఇటీవల "డిజిటల్ అరెస్ట్" అనే పేరుతో సైబర్ మోసాలు ఎక్కువ అవుతున్నాయి జాగ్రత్త.

## సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీకి అవకాశం గంటలోపే అప్రమత్తతే కీలకం.

**పల్లె వెలుగు నంద్యాల.** డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్ళు పోలీసులమని, సీబీఐ అధికారులమని లేదా ఇతర ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ వీడియో కాల్స్ చేస్తూ మీ మీద కేసు నమోదైందని, గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారని, మీరు అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నారని, మీ పేరు మీద కోరియర్ వచ్చిందని అందులో డ్రగ్స్ ఉన్నాయని లేదా మీ సిమ్/బ్యాంక్ ఖాతా కు వాడబడిందని వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.పోలీసులు ఎప్పుడూ వీడియో, ఆడియో కాల్స్ చేయరన్న విషయం గ్రహించాలన్నారు.ఎవరికీ కూడా వీడియో కాల్ ద్వారా అరెస్టు గురించి సమాచారం చెప్పడం పోలీసుల పని కాదన్నారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీకి అవకాశం గంటలోపే అప్రమత్తతే కీలకం అన్నారు.సైబర్ నేరాల లో ముఖ్యంగా లోన్ యాప్ మోసాలు చిన్న మొత్తంలో అప్పు ఇచ్చి, పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారు.ఉద్యోగ మోసాలు అధిక జీతాలు వాగ్దానం చేసి, రిజిస్ట్రేషన్ లేదా ట్రైనింగ్ పేరుతో డబ్బులు దోచుకుంటున్నారు.ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు ఆకర్షణీయ ఆఫర్లు చూపించి వస్తువులు పంపకుండా మోసం చేస్తున్నారు. ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు క్రిప్టో, షేర్లు, ట్రేడింగ్ పేరుతో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పి మోసం చేస్తున్నారు.ఫేక్ ఈ-కామర్స్ / ఓ ఎల్ ఎక్స్ మోసాలు %--% నకిలీ కొనుగోలు/అమ్మకాలు చేస్తూ క్యూ ఆర్ కోడ్, తప్పుడు చెల్లింపుల ద్వారా డబ్బు పోగొడతారు.రోమాన్స్ / డేటింగ్ మోసాలు %--% సోషల్ మీడియా ద్వారా నమ్మకం కలిగించి తరువాత అత్యవసరాల పేరుతో డబ్బు అడుగుతారు.సోషల్ మీడియా మోసాలు నకిలీ ప్రొఫైళ్లతో బంధువులు, స్నేహితుల పేరుతో డబ్బులు అడుగుతున్నారు. ఓటిపి, కేవైసీ మోసాలు ద్వారా బ్యాంక్ వివరాలు, వన్ టైమ్ పాస్‌వర్డ్ తీసుకొని ఖాతాలను ఖాళీ చేస్తున్నారు.ఎవరైనా తెలియని వ్యక్తులు కాల్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తే అటువంటి ఫోన్ నెంబర్లను బ్లాక్ చేసి ఆ సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో గాని లేదా డయల్ 100 ద్వారా గానీ సమాచారం అందించాలన్నారు.ప్రజలు ఎవరితోనూ వ్యక్తిగత




వివరాలు, బ్యాంక్ సమాచారం, ఓటిపి పంచుకోవద్దని ఎస్పీ సూచించారు. ఎలాంటి సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 నంబర్‌కి కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సైబర్ నేరం జరిగిన గంటలోపే ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్లు దోచుకున్న సొమ్మునంతా తిరిగి రికవరీ చేసి ఇప్పించేందుకు పోలీసులకు అవకాశం ఉంటుందని, గంటలోపే అప్రమత్తతే కీలకమని అది "గోల్డెన్ అవర్" అని జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నా తో యస్.డి.పి.ఐ రాష్ట నాయకులు సమావేశం.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** దేశవ్యాప్తంగా ఈవీఎం లతో ఎన్నికల నిర్వహణపై వివాదాస్పదంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసినదే. అయినప్పటికీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఈవీఎంలతో ఎన్నికలు నిర్వహించాలన్న ప్రకటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ పార్టీల



నాయకులలో ఉత?ంఠ నెలకొన్న సందరరేలో యస్ డి పి టి రాష్ట్ర నాయకులు స్పందించి ప్రజల అభిప్రాయం ప్రకారం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వివాదాస్పద ఈవీఎం లతో కాక బ్యాలెట్ విధానంతో పటిష్ట మైన భద్రతతో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని తో నిర్వహించిన భేటి లో చర్చించడం జరిగింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని కి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించి ఎన్నికలను ఈవిఎంలతో కాక బ్యాలెట్ తో పటిష్టంగా నిర్వహించాలని కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయమై కమిటీ నందు చర్చిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (యస్ డి పి ఐ) రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హాఫీస్ అతావుల్లా ఖాన్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గని పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధులచికిత్స శిబిరం

## లింగ నిర్ధారణతోపాలఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది పాడిరైతులకు పందులను పంపిణీ చేస్తున్న ద ృశ్యం

**దొర్నిపాడుసెప్టెంబర్ 23 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని చాకరాజు వేముల గ్రామంలో మంగళవారం పశువైద్య సిబ్బంది ఉచిత గరకోశ నివారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందరరేగా పశు వైద్యాధికారులు మాట్లాడుతూ త్వరితగతినపాడిపరిశ్రమ అభివ ృద్ధి చెందాలంటే లింగనిర్ధారిత వీర్యం ద్వారా ఎద సూదులు వేయిస్తే పెయ్యదూడలు పుట్టడంతో పాటు పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుందని ఉమ్మడి జిల్లా పశుగణాభివ ృద్ధి సంస్థ ఉపసంచాలకులు డాక్టర్ రాజశేఖర్ అన్నారు,రాష్ట్రీయ గోకుల్ విషన్ ఆధ్వర్యంలో ఉచిత గరకోశ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎదకు రాకుండా ఉన్న 64 గేదెలకు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశామన్నారు. లింగనిర్ధారిత వీర్యం ద్వారా పుట్టిన దూడలు 35 కిలోల ఉంటాయన్నారు. మాములు దూడలు అయితే 15-20 కిలోల మాత్రమే ఉంటాయన్నారు. కేవలం రెండేళ్లకే కట్టడం జరుగుతుందని మాములు దూడలు అయితే నాలుగేళ్లు పడుతుందన్నారు. పాలు కూడా రోజూ 20 లీటర్లకు పైగా ఇస్తాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే వర్షాకాలంలో పశువులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. పశువులు ఆరోగ్యంగా లేక పోతే పాల ఉత్పత్తిం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ పశుసంవర్ధశాఖ డీడీ డాక్టర్ రమణయ్య ఆళ్లగడ్డ ఏడీ(ఎహెచ్) డాక్టర్ నాగరాజు, డీసీ వైస్ ప్రెసిడెంట్ వెంకటనాయుడు పశువైద్యులు చిన్నబాబు, మనోరంజన్ ప్రతాప్, పుల్లయ్య. చంద్రమోహన్, తదిరులు పాల్గొన్నారు.




# దసరా సెలవుల్లో ప్రైవేట్ తరగతులు నిర్వహిస్తే గుర్తింపు రద్దు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు, దసరా సెలవుల సందరరేగా ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాల కూడా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు లేదా ఉపాధ్యాయులకు ఓరియెంటేషన్ కార్యక్రమాలు నిర్వహించకూడదని కల్లూరు మండల విద్యాశాఖా ధికారులు ఎం. శ్రీనివాసులు, జి. వనజాకుమారి స్పష్టం చేశారు. ఈ నిబంధనలు సీబీఎస్ఈ, ఎస్సీఈఆర్టీ పాఠశాలలన్నింటికీ వర్తిస్తాయని వారు తెలిపారు.



**కఠిన చర్యలు తప్పవు:** ఈ నిబంధనలను ఉల్లంఘించి ఏదేని పాఠశాల తరగతులు నిర్వహించినట్లు సమాచారం అందినట్లయితే, అటువంటి పాఠశాలల గుర్తింపును తక్షణమే రద్దు చేస్తామని అధికారులు హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలల యాజమాన్యాలు ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు పునరుదాటించారు.

# రైతులకు శాపమా..! అధికారుల లోపమా..!



**కోసిగి, సెప్టెంబర్ - 22 (పల్లెవెలుగు):** అధికారుల లోపం రైతులకు శాపంగా మారిన కోసిగి మండలంలో ఉల్లి రైతుల పరిస్థితి ఉంది. ప్రభుత్వం నష్టపోయిన ఉల్లి రైతులను ఆదుకుంటామని పంటతో నిమిత్తం లేకుండా ఈక్రాప్ అయిన ఉల్లి పంటను హెక్టార్కు 50 వేల రూపాయలు అందిస్తామని చెప్పడంతో అధికారులు హడావుడిగా కేవలం కొంతవరకే ఈక్రాప్ చేసి చేతులు దులిపేసుకోవడంతో మండలంలో చాలామంది ఉల్లి రైతులపంటను ఈ క్రాప్ చేయకపోవడంతో ప్రభుత్వ అందించే నష్టపరిహారానికి దూరమవుతున్నారు. మండలంలో ఖరీఫ్ సీజన్లో ఉల్లి పంట వేసి నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోసిగి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కోసిగి వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల నాయకులు వీరేష్ పూజారి శ్రీనివాసులు రాముడు మాట్లాడుతూ ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నత అధికారుల స్పందించి మండలంలో ఉల్లి పంట వేసి నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందే విధంగా ఈక్రాప్ చేసి ఉల్లి రైతులను ఆదుకోవాలని నష్టపోయిన ఉల్లి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉల్లి రైతులు శివయ్య ప్రకాష్ వలగుందు చిన్న కోసిగయ్య ఆరె కంటి పెద్ద లక్ష్మన్న ఎం శ్రీనివాసులు మహాదేవి నరసప్ప కిష్టమ్మ పీ లక్ష్మన్న నరసప్ప లక్ష్మి వీరేష్ బసవరాజు లక్ష్మన్న పెద్దముకప్ప శరబందు పాల్గొన్నారు.

## నారాయణపురంలో ఆరోగ్య శిబిరం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 23** : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలో మంగళవారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. స్వస్థ నారి సశక్త్ పరివారం అభియాన్ ద్వారా నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో కిశోర బాలికలకు స్క్రీనింగ్ పోషకాహారానికి సంబంధించిన సమాచారంతోపాటు గర్భిణీ స్త్రీలకు ప్రసూతి పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ స్కానింగ్ పరీక్షలు తో పాటు పిల్లలకు టీకా సౌకర్యం కల్పించారు. వైద్యాధికారులు దినేష్ కుమార్, హేమంతా సమీరా పీడియాట్రిక్ వైద్యులు అనిత తో పాటు ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బాల త్రిపుర సుందరీ దేవి రూపంలో అమ్మవారు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 23** : దేవీ నవరాత్రుల సందర్భంగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రంలో మంగళవారం బాల త్రిపుర సుందరి దేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామివారికి అమ్మవారికి ప్రత్యేకంగా రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు దేసు సుంకిరెడ్డి వరలక్ష్మిలు పాల్గొన్నట్లు ఆలయ నిర్వహణ అధికారి నాగ ప్రసాద్ తెలిపారు.

## ఘనంగా కొండారెడ్డి వర్ధంతి వేడుకలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గోపవరం గ్రామంలోని మానసిక వికలాంగుల శిక్షణ కేంద్రంలో దివంగత నేత గంగవరపు కొండారెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం గాజులపల్లె తెదేపా నాయకురాలు శశికళ కొండారెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ మెంబర్ భోగ్యం లాలమ్మ, టిడిపి మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 175 నియోజకవర్గాల్లో ఎం.ఎస్.ఎం.ఇ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం

**కాకినాడ జిల్లా మల్లిశాల గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటును పరిశీలిస్తాం**

**అసెంబ్లీలో మాట్లాడిన పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఎం.ఎస్.ఎం.ఇ పార్కులు ఏర్పాటుచేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. అసెంబ్లీలో స్వల్ప వ్యవధి చర్చలో ఆయన మాట్లాడారు. కాకినాడ జిల్లాలోని జగ్గంపేట మండలం, మల్లిశాల గ్రామంలో 525 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుచేసేందుకు పరిశీలిస్తామన్నారు. రోడ్డు, ఎయిర్ పోర్టు, తగిన నీటి లభ్యతపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేస్తామని తెలిపారు. ఇటీవల ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు దుబాయ్ గవర్నమెంట్కు కొన్ని భూములు చూపించామన్నారు. ఈ 525 ఎకరాల భూమిని కూడా వారి ద ృష్టికి తీసుకెళతామన్నారు. లేదంటే ఏపీఐఐసీ ద్వారా ఎలా డెవలప్ చేయొచ్చన్న దానిపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని మంత్రి టి.జి భరత్ తెలిపారు. తప్పకుండా ప్రతి నియోజకవర్గంలో ఒక ఎం.ఎస్.ఎం.ఇ పార్క్ ఏర్పాటుచేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికతో ముందుకు వెళుతున్నారన్నారు. ఇప్పటికే పలు పార్కులు ప్రారంభించామని, కొన్నింటికి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. త్వరలో మరో 30 పార్కులు రెడీ అవుతాయన్నారు. ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త విధానంతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్ వలనే గతంలో హైదరాబాద్ అభివ ృద్ధి చెందిందన్నారు.

## మెడికల్ రంగంలో పనిచేస్తున్న సెక్యూరిటీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి ఏఐటియుసి.

**రాష్ట్ర ప్రభుత్వం 13 గంటల పని గంటల విధానాన్ని రద్దు చేయాలి.**



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి పనికి తగ్గట్టు వే తనం ఇవ్వాలని పిఎఫ్. ఈఎస్ఐ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వము ఎనిమిది గంటల పని విధానాన్ని ఎత్తివేసి 13 గంటల పని విధానాన్ని ఏర్పాటు చేయాలని జీవో అమలు చేయడం దుర్మార్గమని వెంటనే వాటిని రద్దు చేయాలని ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మెడికల్ కాంట్రాక్టు కార్మికుల సమావేశం పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్. సుశీలమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా వారు నాయకులు మాట్లాడుతూ** రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 13 గంటల పని విధానాన్ని చేయడము కార్మిక వ్యతిరేక చర్యని నంద్యాల జిల్లా కేంద్రంలో వందలాదిమంది మెడికల్ రంగంలో కాంట్రాక్టర్ కానీ కార్మికులు పనిచేస్తున్నారని వారికి కనీస సౌకర్యాలు కనీస ఉద్యోగత భద్రత కల్పించడంలో ప్రభుత్వ అధికారులు వైఫల్యం చెందారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వము 13 పరివిధానని ఎత్తివేసి కాంటాక్ట్ ఉద్యోగులకు పని భద్రత కల్పించే చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించేస్తుంది పై నాయకులు హెచ్చరించారు.

**అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.** గౌరవ అధ్యక్షులుగా ఎస్ సుశీలమ్మ అధ్యక్షుడిగా వేణుగోపాల్ రెడ్డి.ప్రధాన కార్యదర్శిగా బాలయ్య. కోశాధికారిగా జయరాజు తో పాటు 13 మందితో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

## గురు రాజా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.

**గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధ్యాపక బృందానికి క్రికెట్ పోటీలు.**

**ట్రోఫీని ఆవిష్కరించిన డాక్టర్ రవి కృష్ణ మౌలాలి రెడ్డి.**

**ఉపాధ్యాయులకు క్రీడా పోటీల నిర్వహణ పునరుత్తేజాన్ని ఇస్తాయి డాక్టర్ రవి కృష్ణ**





**పల్లె వెలుగు నంద్యాల.** శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బ ృందానికి దసరా సెలవులలో గురు రాజా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు, శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజేత జట్టుకు, రన్నర్స్ జట్టుకు, వ్యక్తిగత ప్రతిభకు అందించే ట్రోఫీలు నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి క ృష?, మౌలాలి రెడ్డి మాట్లాడుతూ నిరంతరం విద్యార్థులకు బోధిస్తూ, పాఠ్యాంశాలు వివరించడానికి సమాయత్తమవుతూ వ ృత్తిలో నిమగ్నమైన వారికి ఆటవిడుపుగా క్రీడలు ఏర్పాటు చేయడం ద్వారా వారిలో నూతన ఉత్సాహాన్ని నింపడానికి ఆస్కారం ఏర్పడుతుందని,తద్వారా పునరుత్తేజంతో తమ వ ృత్తి బాధ్యతలు నెరవేర్చడంలో క ృషి చేయడానికి దోహదం చేస్తుందని అన్నారు. టైటాన్స్,లెజెండ్స్,వారియర్స్ పేర్లతో మూడు జట్లుగా ఏర్పడి క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించి విజేతలకు ట్రోఫీలతో పాటు వ్యక్తిగత ప్రతిభకు నగదు పారితోషికాలు ముగింపు ఉత్సవంలో ఇవ్వడం జరుగుతుందని శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలియజేశారు. తదుపరి డాక్టర్ రవి క ృష?, మౌలాలి రెడ్డి కొద్దిసేపు బ్యాటింగ్ చేసి మ్యాచ్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మనోహర్ రెడ్డి,శివకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**తెదేపా నేత నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి**





**మహానంది, పల్లె వెలుగు** సమస్యలను ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు క ృషి చేస్తానని మసీదుపురం తెలుగుదేశం పార్టీ నాయకులు,మండల క్లస్టర్ ఇంచార్జ్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలోని ఎస్సీ కాలనీ, మాదిగా పేటలో భారీ వర్షాలకు మోకాలు లోతు వరద నీరు చేరి సరుకులు తడిసి ముద్దయ్యాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. టీడీపీ నేత నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు మహానంది ఆర్ ఐ సుబ్బారావు, వీఆర్వోలతో కలిసి పరిశీలించారు. కాలనీల్లో వర్షపు రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేస్తారని తెలిపారు.ఎమ్మెల్యే ద ృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తారని అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు.



## ఆరోగ్యానికి 'ప్రాధాన్యం' ఇవ్వండి: డెమో శ్రీనివాసులు శెట్టి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆరోగ్యవంతమైన మహిళా – శక్తివంతమైన కుటుంబం అనే నినాదంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాయని డెమో శ్రీనివాసులు శెట్టి తెలిపారు. జిల్లా గ్రామీణాభివ ృద్ధి సంస్థ శిక్షణా కార్యాలయంలో జరిగిన జిల్లా మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ వైద్య శిబిరాలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు.

**అవగాహనే అసలైన ఆయుధం:** శ్రీనివాసులు శెట్టి మాట్లాడుతూ, గర్భిణీలు మరియు బాలింతలు తమ ఆరోగ్య సంరక్షణ కోసం ఎంసిపి (మదర్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్) కార్డులను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్డులు గర్భం ధరించినప్పటి నుండి ప్రసవం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శిశువుకు సకాలంలో ఇవ్వాల్సిన టీకాల గురించి సమగ్ర సమాచారం అందిస్తాయన్నారు. పుట్టినప్పటి నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని, దీంతో వారికి ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దీనిని నివారించడానికి నిర్?త సమయానికి టీకాలు వేయించుకోవడం చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

**మహిళా సమాఖ్య పాత్ర కీలకం:** మహిళల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంలో జిల్లా మహిళా సమాఖ్య సభ్యుల పాత్ర చాలా కీలకమని శ్రీనివాసులు శెట్టి అన్నారు. గ్రామీణ స్థాయిలో జరిగే సమావేశాలలో మహిళలకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించాలని, ఉచిత వైద్య శిబిరాల సేవలను ఉపయోగించుకునేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో పీడీ రమణా రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సీతాబాయి, డీపీఎం నరసమ్మ, డీపీఐ నవీన్ మరియు పలువురు మండల మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు శాంతిరాం ఫార్మసీ విద్యార్థిని ఎంపిక



**పాణ్యం, సెప్టెంబర్ 23, పల్లె వెలుగు:** స్థానిక నెరవాడ సమీపంలోని శాంతిరాం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థిని బి. సౌమ్య సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. సి. మధుసూదన శెట్టి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన అనంతపురంలోని అనంతలక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల లో జరిగిన జేఎన్టీయుఎ సౌత్ జోన్ కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో బి ఫార్మసీ నాలుగవ సంవత్సరం చదువుతున్న సౌమ్య అత్యంత ప్రతిభ కనబరిచి జేఎన్టీయుఎ సౌత్ జోన్ కబడ్డీ టీంకు ఎంపిక అయిందన్నారు. ఈ సందర్భంగా ఎంపిక అయినా విద్యార్థిని అక్టోబర్ 29 నుండి వినాయక మిషన్స్, రిసెర్చ్ ఫౌండేషన్ డీమ్డ్ యూనివర్సిటీ, సేలం తమిళనాడు లో జరిగే సౌత్ జోన్ కబడ్డీ పోటీలలో పాల్గొంటారన్నారు. ఆర్జియం,శాంతిరాం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఎండి శివరాం విద్యార్థినిని అభినందించడం జరిగింది. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ముని శంకర్,అధ్యాపక,ఆధ్యాపకేతర బ ృందం క్రీడాకారిణిని అభినందించడం జరిగింది.

## పల్లె వెలుగు వార్తకు స్పందించిన అధికారులు తొలగించిన ముళ్ల పొదలు





**దొర్నిపాడు సెప్టెంబర్ 23 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలోని విద్యార్థులుబడులకు వెళ్లాలంటే అడవి బాటను తలపించేలా ముళ్ళపదలతో ఉన్న బడిబాట అదే విధంగా వర్షం నీటిలో విద్యార్థుల ప్రయాణం ప్రమాదం( బడిబాట కాదండోయ్ అడవి బాట, వర్షం వస్తే విద్యార్థుల ప్రయాణం ప్రమాదమే) అనే వార్తపల్లెవెలుగు పత్రికలో రావడంతో అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల పేదలు తొలగించి కాలంలో ఉన్న పూడికను సైతం తొలగించడంతో బడిబాట రాజబాటగా మారి దర్శనమిస్తుంది ప్రతి అధికారి స్పందించి చర్యలు తీసుకుంటే ప్రతి గ్రామం గ్రామంఆదర్శ గ్రామంగా పరిసరాల పరిశుభ్రతతో ఉంటుందని ప్రజలు అంటున్నారు



## తిరుగు లేని పత్తి విత్తనం రాశి స్విఫ్ట్..

**కోసిగి, సెప్టెంబర్ -23 (పల్లెవెలుగు):** మంత్రాలయం మండల పరిధి చిలకలడోనా గ్రామంలో బసవన్న అనే రైతు పత్తి పొలంలో రాశి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ క్షేత్ర ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. టెరిటరీ మేనేజర్ నరేష్ యాదవ్ మాట్లాడుతూ రాశి స్విఫ్ట్ హైబ్రిడ్ పత్తి విత్తనం తొందరగా కాపు వచ్చే రకం అని, రెండోవ పంట వేసుకునే రైతులకు అనుకూలం అని, ప్రతికూల పరిస్థితిలను తట్టుకొని ఎక్కువ కాయలను నిలుపుకొని అత్యధిక దిగుబడిని ఇచ్చే రకమని వివరించారు. మార్కెట్లో ఈ విత్తనం బారీగా అమ్ముడుపోతుందినీ అన్నారు. అదేవిధంగా రాశి స్విఫ్ట్ విత్తనం వాడి అధిక లాభాలు పొందాలని, రైతులు నష్టపోకుండా ఇలాంటి విత్తనాలు ఉపయోగించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు డీలర్స్ పాల్గొన్నారు.





# ఎం ఆర్ పి ఎస్, ఎమ్ ఎస్ ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశాన్ని విజయవంతం చేయండి

**26.09.2025 న ఆదోని నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాని విజయవంతం చేయండి . ఆదోని నియోజకవర్గ కో ఇన్చార్జ్ బండారి గిడ్డయ్య మాదిగ పిలుపునిచ్చారు.**



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 23 ఈరోజు ఆదోని నియోజకవర్గం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు కర్నూలు జిల్లా కోయించార్జ్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బండారి హనుమంతు మాదిగ మరియు ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శి ఎస్ బాలల మాదిగ పీఎస్ వీరేశ్ మాదిగ ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గం కో ఇంచార్జ్ బండారు గిడ్డయ్య మాదిగ ఆదోని పట్టణ కన్వీనర్ కో కన్వీనర్ వన్నెల మణికంఠ దత్తు మాదిగ సమక్షంలో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో జిల్లా నిర్మాణంలో భాగంగా జిల్లా సభలను ఏర్పాటు చేయడానికి అక్టోబర్ 11వ తేదీన పద్మశ్రీ మంద కృష? మాదిగ కర్నూలు జిల్లాకు వస్తున్న శుభ సందరరేగా ఆదోని పట్టణ మండల గ్రామ వీధి కమిటీలను పూర్తి చేసి శుక్రవారం 26 9 2025 వ తేదీన ఆదోనిలో నియోజకవర్గ సమావేశం ఉంటుంది తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ దుమ్ము చిన్న మాదిగ ఎస్ సుభాష్ చంద్ర మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు మూడవ విడత పర్యటనలో భాగంగా విచ్చేస్తున్న సందరరేగాఈ సమావేశంలో పూర్తి చేసిన కమిటీల వివరాలను తెలియజెప్పాలని బాధ్యత తీసుకున్న నాయకులకు విజ్ఞప్తి చేస్తూ

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ టౌన్ ఇన్చార్జిలు మాదాస్ జగన్ మాదిగ అమరావతి నరసింహ మాదిగ బైచి గేరి తిమ్మన్న మాదిగ టీ ఈరన్న మాదిగ కాంతరాజు మాదిగ శివ మాదిగ ఎమ్మార్పీఎస్ నూతన నాయకులు రాజు మాదిగ అనిల్ మాదిగ నకుల మాదిగ అంజనప్ప మాదిగ శాంత రాజు మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం



రుద్రవరం. పల్లె వెలుగు : బంగారు కుటుంబాలు మార్గదర్శకులు అనే అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ మార్గదర్శిలా చేయూత ద్వారా బంగారు కుటుంబాల యొక్క జీవనస్థితిలో మెరుగుపరచడం కోసం సచివాలయ సిబ్బంది మార్గదర్శి మరియు బంగారు కుటుంబాల మధ్య అనుసంధానకర్తగా వ్యవహరించడం అనే అంశాలపై ట్రైనర్స్ శివక ృష?, అరవింద నాయక్, సుజాత లు సచివాలయ సిబ్బందికి వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ షద్రక్ బాబు ఆయా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఈపాస్ మిషన్లు పంపిణీ



నంద్యాల . సెప్టెంబర్. (పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలో మంగళవారం రేషన్ షాప్ ల నూతన ఈపాస్ మిషన్లను నంద్యాల జాయింట్ కలెక్టర్ సి విషు? చరణ్ నంద్యాల కలెక్టరేట్లో పంపిణీ చేశారు. చౌక దుకాణాల పంపిణీని పటిష్టం చేసేందుకు ప్రభుత్వం నూతనను ఈపాస్ మిషన్లను ప్రవేశపెట్టింది. అందులో భాగంగా నంద్యాల అన్ని మండలాలకు ఈపాస్ మిషన్లను మంగళవారం పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ పంపిణీ చేశారు. అందులో భాగంగా నంద్యాల జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు అకుమల్ల బ్రహ్మయ్య నంద్యాల జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నంద్యాల జిల్లా సివిల్ సప్లై అధికారి రవి బాబు,నంద్యాల జిల్లా రెవెన్యూ అధికారి, డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, ఆళ్లగడ్డ డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్ రెడ్డి, అధికారులు, నంద్యాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోయ వాల్మీకులను ఎస్టీ రిజర్వేషన్ లో చేర్చండి

**బి.వి.ఎస్ ఆదోని కన్వీనర్ శంకర్.**



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 23 ఆదోని పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ( బోయ వాల్మీకి సమితి ) బి.వి.ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బి.వి.ఎస్ ఆదోని టౌన్ కన్వీనర్ శంకర్ ఆదోని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బోయ వాల్మీకులు ఉమ్మడి 5 జిల్లాలలో ఎస్టీలుగా, మిగిలిన ఉమ్మడి 8 జిల్లాలలో బీసీలుగా కొనసాగుతున్నారని. రాష్ట్రంలో ఈ విధంగా బోయ వాల్మీకుల మధ్య ప్రాంతీయ బేధాలు ఉండకుండా బిజెపి, టిడిపి, జనసేన మూడు పార్టీలు కూటిమిగా ఏర్పడి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో బోయ వాల్మీకులను ఉద్దేశించి కూటమి అభ్యర్థులకు ఓట్లేసి గెలిపిస్తే అధికారం చేపట్టిన ఏడాదిలోపు ఎస్టీ రిజర్వేషన్ లోకి పునరుద్ధరణ చేస్తామని కూటమి నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమైపోయిన కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం బోయ వాల్మీకిల్ని మరోసారి మోసం చేయడమేనని వారన్నారు. బోయ వాల్మీకుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు తూతూ మంత్రంగా అసెంబ్లీలో ప్రస్థానం చేయడం జరుగుతుందని. కూటమి ప్రభుత్వం బోయ వాల్మీకులను ఎస్టీ రిజర్వేషన్ లోకి చేర్చకుండా కాలయాపన చేస్తుందని. ఇదే విధంగా కొనసాగితే రాబోతున్న స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి బోయ వాల్మీకులు పెద్ద దెబ్బ కొడతారు అని వారన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తక్షణమే ఎస్టీ రిజర్వేషన్ వాల్మీకులకు అమలు చేయాలని వారు పేర్కొన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, బోయ వాల్మీకుల దెబ్బ రుచి చూపిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో బివిఎస్ నాయకులు ప్రకాష్ రాజేష్ హరి రాముసూరి తదితరులు పాల్గొన్నారు.

## డి ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకుడిగా దానాపురం ఉదయ ఎన్నిక

**డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ధనాపురం ఉదయ్.**



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 23 ఈరోజు ఏర్పాటు చేసిన సమావేశంలో డి ఎస్ ఎఫ్, జె ఎన్ యు జనరల్ సెక్రెటరీ మున్తేహ ఫాతిమా వైస్ ప్రెసిడెంట్ మనీషా కామ్రేడ్స్ ఆదేశాల మేరకు డి ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకుడుగా ధనాపురం ఉదయ్ అనే నన్ను నియమించడం జరిగింది. గతంలో డి.ఎస్.ఎఫ్ లో పనిచేసిన టువంటి మహేంద్ర నాయుడు డిఎస్ఎఫ్ కు మా డి.ఎస్.ఎఫ్ కు ఎటువంటి సంబంధం లేదు.జె ఎన్ యు కామ్రేడ్స్ ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలపడం జరిగింది. కావున ప్రతి ఒక్కరు విద్యార్థులు, విద్యాసంస్థలు, ప్రజలు, పత్రికా విలేకరులు, గమనించాలని మా యొక్క మనవి తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎఫ్ నాయకులు నవీన్, రాజ్ కుమార్, చరణ్, రాము, కుమార్, శంకర్, తదితరులు కలవడం జరిగింది.

# దసరా సెలవుల్లో దొంగలకు తాళాలు వేయండి

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో దసరా పండుగ సందరరేగా ఊళ్లకు వెళ్లే ప్రజలు దొంగతనాలకు తాళాలు వేసేలా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ (ఐపీఎస్) విజ్ఞప్తి చేశారు. అహర్నిశలు కష్టపడి సంపాదించుకున్న డబ్బు, విలువైన వస్తువులు చోరీల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ మేరకు దొంగతనాలను అరికట్టేందుకు పాటించాల్సిన కొన్ని కీలక సూచనలను తెలియజేశారు.

**ఎస్పీ సూచనలు:** ఇంట్లో నగదు వద్దు: సొంత గ్రామాలకు లేదా విహారయాత్రలకు వెళ్లేవారు ఇళ్ళలో బంగారం, వెండి ఆభరణాలు, నగదు వంటి విలువైన వస్తువులను ఉంచి వెళ్లవద్దు. వాటిని బ్యాంకు లాకర్లలో లేదా నమ్మకమైన బంధువుల ఇళ్లలో భద్రపరచుకోవడం ఉత్తమం.ప్రయాణంలో జాగ్రత్త: ప్రయాణించేటప్పుడు బ్యాగులు, సూట్కేసులలో విలువైన వస్తువులు తీసుకు వెళ్లేవారు బస్సులు, రైళ్లు, లేదా ఇతర వాహనాలలో నిత్యం అప్రమత్తంగా ఉండాలి. లైట్లు, ఇరుగుపొరుగు: ఇంటి బయట కనీసం ఒకటి లేదా రెండు లైట్లు వేసి వెళ్లడం, అలాగే మీ ఇంట్లో లేని సమయంలో ఇంటిని గమనిస్తూ ఉండమని నమ్మకమైన ఇరుగుపొరుగు వారికి చెప్పి వెళ్లడం మంచిది. సీసీ కెమెరాలు: పట్టణ వాసులు తమ ఇండ్లకు సీసీ కెమెరాలను అమర్చుకుంటే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆయా కాలనీల సంక్షేమ సంఘాలు దసరా సెలవులు ముగిసే వరకు రాత్రి సమయాల్లో గస్తీని ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలను సమర్థవంతంగా అరికట్టవచ్చు. అనుమానితులను గుర్తించండి: ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు వంటి వారి పేర్లతో వచ్చే అనుమానాస్పద వ్యక్తులను మీ అపార్ట్మెంట్లలోకి అనుమతించవద్దు. పోలీసులకు సమాచారం: మీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు గమనిస్తే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100/112 నెంబర్కు కాల్ చేసి సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. దొంగతనాలను అరికట్టడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని, తగిన జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## జి. జంబులదిన్నె గ్రామంలో భూసార సంరక్షణపై ప్రత్యేక రైతు సదస్సు...




ఆళ్లగడ్డ సెప్టెంబర్ 23 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలం జి . జంబులదిన్నె గ్రామంలో మంగళవారం భూసార పరిరక్షణపై ప్రత్యేక రైతు సదస్సును నిర్వహించారు. వినూత్న మార్కెట్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్న ఓబయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతులు భూసార పరిరక్షణ కోసం పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఒకే పంట కాకుండా మార్చి, మార్చి పంటలు వేయడం ద్వారా భూసార సంరక్షణ, అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. పంటల సాగులో రసాయనిక ఎరువులు మోతాదుకు మించి వాడటం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనక ఎరువులు వాడడం వలన క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం రైతులకు సేంద్రియ ఎరువులనే వినియోగించాలని రైతులకు సూచనలు చేస్తున్నాయన్నారు. అన్ని రకాల పంటలలో అత్యధిక దిగుబడుల కోసం తమ కంపెనీ ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, సీనియర్ ఏ ఎస్ ఎం పట్నం మోహన్ కుమార్, సేల్స్ ఆఫీసర్ రాజేష్, అభివృద్ధి అధికారి చిన్న ఓబయ్య, ఎండి ఈ ఓబయ్య, క్షేత్ర అధికారులు శంకర్ నాయక్ , వెంగన్న గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## దేవరగట్టు బన్నీ ఉత్సవం పై జిల్లా ఎస్పీ తో చర్చించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వచ్చే నెల రెండవ తేదీన దేవరగట్టులో జరిగే మాలమల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను కోరారు.. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎంపీ ఎస్పీని కలిశారు...ఈ సందర్భంగా దేవరగట్టు బన్నీ ఉత్సవం పై చర్చించారు.. అనంతరం ఎంపీ మాట్లాడుతూ భక్తులు బన్నీ ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు..

## మొక్క ఎదుగుదలకు గుడికలు వాడండి




పల్లె వెలుగు-కోసిగి. మండలం వందగల్లు గ్రామం రైతు పేరు హుసేనప్ప ట్రాపికల్ కంపెనీ వారి ట్యాగ్ స్టెమ్-లీ గుళికలు కోసిగి శ్రీ అప్పాజీ ట్రేడర్స్ కొనుగోలు చేసి వాడడం జరిగింది. ఈ గుళికలు వాడడం వలన వేరు పురుగు, మొక్క ఎదుగుదల, మరియు ముదురు వీటికి పని చేయడం జరిగింది. రైతు కూడా తన మాటలతో చెప్పడం జరిగింది. ఆ రైతు చెప్పడం వలన మిగతా రైతులు కూడా ట్రాపికల్ కంపెనీ వారి ట్యాగ్ స్టెమ్-లీ గుళికలు వాడవలసిందిగా కోరుచున్నాము

## కర్నూలు రేంజ్ డిఐజి ని మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల జిల్లా నూతన ఎస్పీ .

పల్లె వెలుగు నంద్యాల. కర్నూల్ రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ ఐపీఎస్ ని కర్నూల్ లోని తన క్యాంపు కార్యాలయం నందు నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సునీల్ షెరాన్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా నంద్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు తీసుకోవలసిన చర్యలు మరియు పలు అంశాలపై చర్చించడం జరిగింది.



## డి ఎల్ డి ఓ ఆకస్మిక సమావేశం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 23 : బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆత్మకూరు డివిజన్ డెవలప్మెంట్ అధికారి అన్వారా బేగం మంగళవారం ఆకస్మికంగా సందర్శించి సమావేశాన్ని నిర్వహించారు. ఆత్మకూరు డి ఎల్ డి ఓ గా అన్వారాబేగం నియమితులైన సందరరేగా తొలిసారి బండి ఆత్మకూరు మండలానికి వచ్చారు. అప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్నారని సంబంధిత కార్యదర్శులకు సమాచారం అందజేయడంతో ఉ రుకుల పరుగుల మీద మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. సమావేశంలో పాల్గొన్న డి.ఎల్.డి.ఓ అన్వారా బేగం మాట్లాడుతూ స్వామిత్వ, వాహన మిత్ర, పి జి ఆర్ ఎస్, మనమిత్ర, ఆధార్ సీడింగ్, తదితర అంశాలపై డివిల్డివో సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ అమలు చేసే అన్ని కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శులు ప్రోగ్రెస్ ను పెంచాలని సూచించారు. తాను మళ్ళీ పది రోజుల తర్వాత వస్తానని ఆ లోపల ప్రోగ్రెస్ లో మార్పు లేకపోతే చర్యలు తీసుకుంటానని పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించినట్లు తెలుస్తోంది. డి ఎల్ డి ఓ బండి ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి సమావేశం నిర్వహిస్తున్నట్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మీడియా మిత్రులకు ఏమాత్రం సమాచారం ఇవ్వలేదు.

# కంపాడు ఎత్తిపోతలపథకం,ప్రారంభించిన మండల కన్వినర్ చంద్రశేఖర్

సి బెళగల్ పల్లెవెలుగు సెప్టెంబర్ 23 సి బెళగల్ మండలం సంఘాల గ్రామంలోని ఎత్తిపోతల పథకం ప్రారంభిచిన మండల కన్వీనర్ టిడిపి సీనియర్ నాయకులు డి విషు?వర్ధన్ రెడ్డి మరియు ఎంమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు కంపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభం,టిడిపి పార్టీ సి బెళగల్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ జలహారతి ఇచ్చి అనంతరం మోటర్లు ఆన్ చేసి నీటిని విడుదల చేశారు.కార్యక్రమంలో అధికారులు మరియు గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు



# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న సమగ్ర శిక్ష పథకం కింద 10వ తరగతి వృత్తి విద్యా విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన




నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 23 ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మరాజు సమన్వయం చేయగా, ట్రైనర్లు శివకృష్ణ యాదవ్, విశ్వనాథ్, నరసింహ పర్యవేక్షణలో విద్యార్థులు వివిధ రంగాలలో ప్రాక్టికల్ శిక్షణను మొదలుపెట్టారు. ఈ ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు వాస్తవ జీవిత అనుభవాన్ని కలిగించడమే ముఖ్య లక్ష్యం. అందుకోసం వారిని వివిధ ఎంప్లాయర్ సంస్థల్లోకి పంపించారు. వాటిలో %--వాటర్ ప్లాంట్స్ %--% నీటి శుద్ధి, పంపింగ్ టెక్నాలజీ, సురక్షిత జల వనరుల నిర్వహణ పద్ధతులపై శిక్షణ.ఎలక్ట్రానిక్ షాప్స్ %--% టీవీ, మిక్సీ సెట్‌టాప్ బాక్స్, మోటార్ల వంటి గృహోపకరణాల మరమ్మత్తు, సాధనాల వాడకం.మెకానిక్ షాప్స్ %--% ఆటోమొబైల్ సర్వీసింగ్, ఇంజిన్ బేసిక్స్, సమస్యలు గుర్తించడం మరియు పరిష్కరించడం.సచివాలయం %ు% మీ సేవా కేంద్రాలు %--% పౌర సేవలు, డిజిటల్ సర్వీసులు, ఆన్లైన్ అప్లికేషన్లు, ప్రభుత్వ పథకాల అమలు విధానాలపై అవగాహన.ఈ ప్రోగ్రామ్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. **ఇంటర్న్‌షిప్ ప్రత్యేకతలు:** విద్యార్థులలో సమస్య పరిష్కార నైపుణ్యం పెంపొందించడం. సాంకేతిక పరిజ్ఞానం పై ఆత్మవిశ్వాసాన్ని పెంచడం.ఉద్యోగావకాశాలు మరియు వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పించడం.పాఠశాల స్థాయి నుండే స్కిల్ డెవలప్‌మెంట్ కల్చర్ ని పెంపొందించడం. ఈ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులకు, ఉపాధి అవకాశాలకు మాత్రమే కాకుండా, స్వయం ఉపాధి దిశగా కూడా ముందడుగు వేయగలరని ఎంప్లాయర్స్ మరియు సంస్థ యజమానులు మృత్యుంజయ గౌడ్, జగదీష్, హజరత్, సద్దాం, షేక్షావలి, సాదిక్, సలీమ్ ,ఖాజా , అబ్దుల్లా, భీమశేఖర్, సురేష్ సుగ్నాన తదితరులు నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మరాజు మాట్లాడుతూ "విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్నది ప్రాక్టికల్ వాతావరణంలో అన్వయించుకోవడం అనేది ఒక విలువైన అనుభవం. ఈ ఇంటర్న్‌షిప్ వారికి భవిష్యత్తులో బలమైన పునాది వేస్తుంది" అన్నారు.

# చిన్నతనం నుంచి శిఖరాల వరకు మోదీ జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణ




## "శ్రమిస్తే శిఖరాగ్రాలే లక్ష్యం" బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

నంద్యాల (ప్రతినిధి):: సెప్టెంబర్ 23 (పల్లె వెలుగు) మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భాజపా ఆధ్వర్యంలో జరుగుతున్న సేవ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం బొమ్మలసత్రం ఎస్.పి.వై. రెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు "మోదీ బాల్యం %--% కష్టాలు %--% సాధించిన విజయాలు" అనే డాక్యుమెంటరీ ప్రదర్శించారు. నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ "మోదీ ఒక సాధారణ కుటుంబంలో పుట్టి చిన్నతనంలో టీ అమ్ముతూ జీవన పోరాటం ప్రారంభించారు. కష్టాలు, ప్రతికూలతలు ఎంత ఎదురైనా వెనకడుగు వేయకుండా ముందుకు సాగారు. శ్రమ, క్రమశిక్షణ, దృఢసంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని తన జీవితంతోనే నిరూపించారు. ఆయన బాల్యం నుండి ప్రధాని స్థాయికి ఎదగడం ప్రతి విద్యార్థికి ప్రేరణ కావాలి. మీరు కూడా మోదీ ని ఆదర్శంగా తీసుకొని జీవితంలోని ప్రతి రంగంలోనూ కష్టపడి ముందుకు సాగితే గొప్ప స్థానాలు దక్కించుకోవచ్చు" అని తెలిపారు.అభిరుచి మధు ఇంకా మాట్లాడుతూ %--% "మోదీ విజయగాథ మనకు ఒక పాఠం. ఎవరూ పుట్టుకతో గొప్పవారు కాలేరు. శ్రమిస్తేనే శిఖరాలను అధిరోహించవచ్చు. చదువులోనూ, ఉద్యోగాల్లోనూ, వ్యాపారాల్లోనూ, సామాజిక సేవలోనూ మిమ్మల్ని మీరు నిరూపించండి. విజయానికి రహస్యమైది పట్టుదల. మోదీ ని ఒక రోల్ మోడల్‌గా తీసుకొని ముందుకు సాగండి" అని విద్యార్థులను ప్రేరేపించారు.కార్యక్రమంలో నిమ్మకాయల సుధాకర్, ఉపేంద్ర రెడ్డి, లక్ష్మీ రెడ్డి, , బాలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు ఎంఈఓ



గూడూరు పల్లెవెలుగు సెప్టెంబర్ 23 రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ప్రకటించిన దసరా పండుగ సెలవుల నిబంధనలను అన్ని ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థలు తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులు ఈనెల 22వ నుండి వచ్చే నెల 2 వతేది వరకు సెలవులు ఉన్నాయి కాబట్టి ఈ సెలవులలో కొన్ని ప్రైవేటు పాఠశాల యజమానులు పాఠశాలలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ద దృష్టికి ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు నేటి నుంచి ఎవరైనా పాఠశాలలు నిర్వహించినట్లయితే అటువంటి పాఠశాలగుర్తింపును రద్దు చేస్తామని గూడూరు మండల విద్యాశాఖ అధికారి సునీలమ్మ తెలిపారు దసరా సెలవులలో ఒకటి రెండు చోట్ల ప్రైవేట్ పాఠశాలలు నిర్వహించినట్లు తమ దృష్టికి వచ్చాయని అటువంటి పాఠశాలలో గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఉన్నత అధికారులతో తమకు ఆదేశాలు వచ్చాయని కావున ప్రైవేటు పాఠశాలల యజమానులు జాగ్రత్తగా నడుచుకోవాలని ఆమె తెలిపారు ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ పేరుతో పాఠశాల నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు

# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల నిరసన.

## సమస్యలు పరిష్కారం కోసం నల్ల బ్యాడ్జీలతో ఉద్యమం.

## అక్టోబర్ 5 వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగింపు.



పల్లె వెలుగు నంద్యాల. ఆంధ్రప్రదేశ్ గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ప్రభుత్వానికి కోరింది. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.భోజన విరామ సమయంలో సచివాలయాల వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ సమస్యలపై గుర్తింపు కల్పించారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం మరియు నిరసన నోటీస్ అందజేయడం జరిగింది.జేఏసీ నాయకులు ఎం.గురుస్వామి, రామకృష్ణ, ఈశ్వరయ్య, మధుసూదన్ రెడ్డి, సంపత్ కుమార్, యజ్ఞేశ్, పద్మావతి, ప్రభావతి తదితరులు రాష్ట్రవ్యాప్తంగా 1.25 లక్షల గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలంటూ డైరెక్టర్ కు నోటీసు సమర్పించారు. ప్రధాన సమస్యలలో ఇంటింటికి నిర్వహించే సర్వేలు, ఇతర అదనపు పనుల నుండి విముక్తి, సీనియారిటీ జాబితాల విడుదల, ప్రమోషన్లు, పారదర్శక బదిలీలు, అరియర్స్, నేషనల్ ఇంక్రిమెంట్లు, మరియు క్రమబద్దీకరణ అంశాల్లో పరిష్కారం ఉన్నాయని తెలిపారు. జేఏసీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు నేటి నుండి అక్టోబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన సామాజిక పెన్షనర్లకు ఇంటి వద్ద పింఛన్ అందించడంలో కూడా పాల్గొనమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాంబాబు, న్యామతుల్లా, శరత్, సాయి, కరీం, రహెల్ బాషా, లక్ష్మీదేవి, శ్రావణి, రామలక్ష్మి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వస్థ్ నారి సశక్తి పరివార్ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఖాసిం వలి



నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 23 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలం మాచాపురం గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సహశక్తి పరి వార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు ఎస్. కాసిం వలి మహిళల ఆరోగ్యం మరియు సశక్తీకరణపై అవగాహన కల్పించారు గ్రామ ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా దసరా నవరాత్రులు:

## గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవి మాత దేవి:



శిరివెళ్ళ : పల్లె వెలుగు మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారంశరన్నవరాత్రుల సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంక దార సునీల్, ప్రధాన కార్యదర్శి నాగేళ్ళ సురేష్ కుమార్ ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం సేరు వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ పూజా, రాత్రి బిళ్ళ కంటి రామ్ చరణ్ దంపతుల చేత ఆలయ అర్చకులు వి చెన్న కేశవ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పాలకవర్గం, కమిటీ మెంబర్లు ,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు భువనగిరి కృష్ణమోహన్, గౌరవ అధ్యక్షులు శేగు- కోశాధికారి కిరణ్ కుమార్- కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు శేగు బాలకృష్ణ మూర్తి ,పాలక వర్గం, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యు లు, శిరివెళ్ళ మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు నాగేళ్ల గురు ప్రసాద్, సెక్రెటరీ మేడా రామకృష్ణ, కోశాధికారి వంక దార విశ్వనాథం , సహాయ కోశాధికారి ఆళ్లగడ్డ జనార్దన్ విరితో పాటు మెంబర్లు పాల్గొన్నారు. ఆర్య వైశ్యులు, మహిళలు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యే అఖిలప్రియ ధ్యేయం:

## అమరావతి లో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ను మర్యాద పూర్వకంగా కలిసిన : ముస్లిం మైనార్టీ నాయకులు బిసి ఫిధా హుస్సేన్:



శిరివెళ్ళ :- పల్లె వెలుగు ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ధ్యేయం అని శిరివెళ్ళ ముస్లిం మైనార్టీ నాయకుడు బీసీ ఫిదా హుసేన్ అన్నారు. ఎమ్మెల్యే అఖిలప్రియను ఆయన అమరావతిలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శిరివెళ్ళ గ్రామాన్ని అన్ని విధా లా అభివృద్ధి చేయాలని, గ్రామంలోని ప్రధాన సమస్యల ను బీసీ ఫిదా హుసేన్ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల ను అన్నింటిని త్వరగా పరిష్క రిస్తాని ఎమ్మెల్యే హామీ ఇచ్చి నట్లు ఫిదా హుసేన్ తెలిపారు. ఈయన వెంట టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# పొలం పిలుస్తోంది- నానో యూరియా తో పంటలకు కార్యక్రమం,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 23 ఎమ్మిగనూరు మండలంలో గుడికల్ గ్రామం లో పొలం పిలుస్తోంది వ్యవసాయ సంచాలకులు ఎస్ మహ్మద్ ఖాద్రి , మరియు ఆచారి , సహాయ వ్యవసాయ సంచాలకులు( వెటర్నరీ) రైతులకు సలహాలు సూచన అందజేయడంతో పాటు ఉల్లి పంట వేసిన రైతులు దాదాపుగా 120 రోజులకు మాత్రమే కోత కాయలని అలా కాకుండా ముందస్తుగా కోత కోయకూడదు ఉల్లిగడ్డ సైజు రాదు. పంటలకు నానో యూరియా మాత్రమే స్ప్రే చేస్తే 100% పంటలు వినియోగించుకుంటాయి దీనివలన వాతావరణ కాలుష్యము, భూమి కాలుష్యం తగ్గుతుంది తద్వారా పంట దిగుబడి కూడా పెరుగుతుంది రైతులు ఈ సలహాలు సూచనలు పాటించాలని కోరడమైనది.ఆచారి మాట్లాడుతూ పశువులకు ఎప్పటికప్పుడు వ్యాక్సినేషన్ వేయించుకోవాలి. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివశంకర్ నరసింహుడు, రసూల్ మరియు వినోద్ వివిఏ హిమబిందు మండల వ్యవసాయ అధికారి. రైతులు తదితరులు పాల్గొన్నారు





# ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రజలు సమస్యలు ఎన్నో ఉన్నావని,,,,,, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దృష్టికి ,,,,, బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ్

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 23 బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ని బిజెపి రాష్ట్ర కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ కర్నూలు జిల్లా కమిటీ. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ మాధవ్ తొ మట్లాడుచూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బిజెపి కార్యకర్తలకు ఎన్నో సమస్యలున్నాయని అలాగే స్థానిక ఎన్నికలు తొందరలోనే రాబోవుచున్నాయని కాబట్టి ఎమ్మిగనూరు నియోజకవర్గానికి అధిక సీట్లు కేటాయించాలని తెలిపారు. అందుకు గాను మాధవ్ సానుకూలంగా స్పందిస్తూ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి వర్యులతో మాట్లాడి సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు



# మహా గౌరీ అలంకరణలో కామేశ్వరి అమ్మవారు..

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం క్షేత్రంలో కొలువైన శ్రీ కామేశ్వరి అమ్మవారు మహా గౌరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. క్షేత్రంలో తెల్లవారుజామున అర్చకులు వేద పండితులు శ్రీ కామేశ్వరి అమ్మవారికి విశేష ద్రవ్య అభిషేకము నవరాత్రి అర్చన అనంతరం దాతలచే గణపతి హోమము రుద్ర హోమము చండీ హోమము వేద మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. క్షేత్రంలో చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం బ్రహ్మచారిణి దుర్గ అలంకరణలో సింహ వాహనంపై అమ్మవారిని కొలువు చేసి ఆలయ మాడవీధుల వెంట గ్రామోత్సవం నిర్వహించాల్సి ఉండగా వర్షం కారణంగా రద్దు చేశారు.రాత్రి దాతలచే సహస్ర కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, దాతలు పాల్గొన్నారు.

# సఖి వన్ స్టాప్ సెంటర్ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





విస్సకోడేరు: చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 23, పల్లెవెలుగు, ఆడబిడ్డల సంరక్షణకు బాధ్యతాయుతమైన విధులను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సఖి వన్ స్టాప్ సెంటర్ సెంట్రల్ ఎడ్మిన్ ఆదేశించారు. మంగళవారం విస్సకోడేరు గ్రామంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయంలోని కౌన్సిలింగ్ రూమ్, వసతి గదిని పరిశీలించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. సఖి సెంటర్ రిజిస్టర్లను, విజయ గాదలను పరిశీలించారు. సమాజంలో రోజురోజుకు మహిళలు, చిన్నారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, విధుల యందు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి వారికి బాసటగా నిలవాలన్నారు. బాధితులకు కౌన్సిలింగ్ జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ 24/7 అందుబాటులో ఉంటుందని, ఎవరైనా బాధితులు టోల్ ఫ్రీ నెంబర్.181 కాల్ చేస్తే తక్షణ సహాయం అందుతుందని తెలిపారు. గృహహింస, యాసిడ్ దాడులు, బాలికల మిస్సింగ్, తాత్కాలిక వసతి, సైకో సోషల్ కౌన్సిలింగ్, మెడికల్ ఎయిడ్, లీగల్ ఎయిడ్, పోలీస్ ఎయిడ్ సేవలను అందించడం జరుగుతుందన్నారు. పోలీస్ ఎయిడ్ ద్వారా "జీరో" ఎఫ్ ఐ ఆర్ నమోదు అవకాశం ఉందని తెలిపారు. ఈ సందరరేలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి, సఖి వన్ స్టాప్ సెంటర్ సెంట్రల్ ఎడ్మిన్ సిహెచ్.ధనలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేష్, తహసిల్దార్ ఎన్.విజయలక్ష్మి, ఎంపీడీవో వి.రెడ్డయ్య, గ్రామ సర్పంచ్ బి.శ్రీనివాస్, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఆమనగల్లులో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు...



పల్లె వెలుగు న్యూస్ ( ఆమనగల్లు ): మంగళవారం మధ్యాహ్నం ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయానికి కల్వకుర్తి శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విచ్చేశారు. దసరా ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్థలాన్ని పరిశీలించారు. రావణ దహనం, శమీపూజ, సురసముద్రం వద్ద జరిగే సద్దుల బతుకమ్మ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడిబందిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఉన్నత అధికారులతో సమీక్షించారు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ మరియు స్థానిక సీఐ జనార్దన్ రెడ్డి, సీఐ వెంకటేశ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు. పాల్గొన్నారు.

# వ్యక్తిగత మరుగుదొడ్లు అవసరమేరకు వెంటనే నిర్మాణాలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరంచీఫ్ బ్యూరో: సెప్టెంబర్ 23, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి, అవసరత మేరకు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారులి. మంగళవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ మీటింగ్ ను సంబంధిత కమిటీ సభ్యులతో కలిపి నిర్వహించి స్వఛభారత్ మిషన్ పనులు, స్వఛతాహి సేవ -2025 కార్యక్రమాలు, జల జీవన్ మిషన్ పనులు, విలేజ్ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ సభ్యుల చొరవ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ 2023 - 24 %ఒ% 2025 - 2026 సంవత్సరాల్లో 1,550 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు కాగా, 915 పూర్తి చేయడం జరిగిందని, 103 నిర్మాణాల్లో ఉన్నాయని, ఇంకా 532 ఇంకా ప్రారంభించాల్సి ఉందన్నారు. అలాగే సామూహిక మరుగుదొడ్లు నిర్మాణంలో భాగంగా 2022 మరియు 2025 - 26 సంవత్సరాల్లో గ్రామపంచాయతీలు, సంస్థలలో నిర్మాణాలకు 204 మంజూరు చేయగా 130 నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని, 37 నిర్మాణ దశలో ఉన్నాయని, ఇంకా 37 ప్రారంభించాల్సి ఉందన్నారు. జిల్లాలోని పిహెచ్సిలు, పశుసంవర్ధక శాఖ కార్యాలయాలు, మండల సమైక్యలు, తదితర విభాగాలకు మరుగుదొడ్ల అవసరం చాలా ఉందని, సంబంధిత కార్యాలయాల నుండి ప్రతిపాదనలు తీసుకొని వెంటనే మరుగుదొడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భీమవరం, గణపవరం, మొగల్తూరు, నరసాపురం, తాడేపల్లిగూడెం, ఉండి మండలాలను నూరు శాతం మోడల్ మండలాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలోని 294 గ్రామాల్లో 232 గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. ఇంకా మిగిలిన 62 గ్రామాలను మోడల్ గ్రామాలుగా ప్రకటించడానికి పంచాయతీరాజ్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులు కృషి చేయాలన్నారు. స్వఛతే హి సేవ - 2025 యాక్షన్ ప్లాన్ లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు వివిధ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. జిల్లాలో జల జీవన్ మిషన్ కింద 1,489 పనులను సుమారు 1,736 కోట్ల వ్యయంతో చేపట్టాల్సి ఉందన్నారు. 2024 - 25 %ఒ% 2025 - 26 సంవత్సరాల్లో దీనిలో ఇప్పటివరకు 302 పనులను పూర్తి చేయడం జరిగిందని, 1,147 పనులు వివిధ దశల్లో ఉన్నాయని, ఇప్పటివరకు సుమారు రూ. 1,182 కోట్లు వ్యయం చేయడం జరిగిందన్నారు. నీటి స్వఛతే పరీక్షలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, వాస్తవ నివేదికను మాత్రమే ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. ఏ గ్రామంలో చేసిన స్వఛమైన నీరు అందడం లేదంటున్నారని, నీటి పరీక్షలు పారదర్శకంగా చేసి తగిన చర్యలు చేపట్టాలన్నారు. నీటి పరీక్షలకు గ్రామాల్లోని డి.ఆర్.డి.ఏ మహిళ సిబ్బందికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని, వారిని నీటి పరీక్షలకు వినియోగించాలని సూచించారు. జె.జె.ఎం కింద జిల్లాలో 3,69,137 గృహాలకు గాను 14,357 కుళాయిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మిగిలిన కుళాయిలను త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. అంగన్వాడీలకు మరుగుదొడ్లు, తాగునీటి పనులు నూరు శాతం పూర్తి చేయాలన్నారు. కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని 2025 - 26 సంవత్సరానికి ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.347.25 లక్షల అంచనా వ్యయంతో 442 కమ్యూనిటీ సోక్ పిట్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటి నిర్మాణాలకు త్వరితగతన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారి కె.శ్రీనివాసరావు, డిఈ టి.శ్రీనివాస్, డిపిఓ రామ్ నాథ్ రెడ్డి, డి ఎం ఎన్ హెచ్ ఓ జి.గీతా బాయి, డిఆర్డిఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా అటవీ శాఖ అధికారి ఆశ కిరణ్, గ్రౌండ్ వాటర్ ఎడి గంగాధర్, డి ఎల్ డి ఓ వై.దోసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. .



# డాక్టర్ బాబాసాహెబ్ కు అవమానం

## అంబేద్కర్ కూడలి అంటే వ్యాపారులకు ప్రచార కేంద్రమా?

## రోజురోజు కు మితిమీరుతున్న వ్యాపారుల ఆగడాలు

## అంబేద్కర్ వీర వారసులారా ఈ అవమానం ఎవరికి?



ఆత్మకూరు,23సెప్టెంబర్ పల్లెవెలుగు, ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో ఉన్న మహనీయుల విగ్రహాల కంటే ఎక్కువగా భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలే ఎక్కువగా ఉన్నాయని ప్రకటించిన ఐక్యరాజ్యసమితి ప్రకటనను చూసి సంబరపడాలో.లేక ఆ మహనీయుడి విగ్రహానికి జరిగిన, జరుగుతున్న అవమానాలను చూసి బాధపడాలో తెలియని సందిగ్ధంలో అసలు సిసలు నికార్సైన బాబాసాహెబ్ వారసులు ఆవేదన చెందుతున్నారు. ఈ దుస్థితి నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దాపురించింది. కొన్ని వ్యాపార సంస్థలు ఇష్టానుసారంగా ఆత్మకూరు అంబేద్కర్ సూర్తి కేంద్రం ఎదురుగా ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చుట్టూ భారీ పెక్సీలు కట్టారు. ఇటీవల ప్రతి అ సందరానికి కూడా అనవసరమైన పెక్సీలు కట్టి హంగామా చేయడం ఓ ప్యాషనై పోయింది. తాజాగా ఓ సరుకుల కంపెనీ అసహ్య కరమైన దుస్తులు ధరించిన ఓసినీ హీరోయిన్ తో ఉన్న రంగురంగుల పెక్సీలు కట్టి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కనిపించకుండా చేశారు. ఈ పెక్సీ పై ఇక ఆత్మకూరు అంతా హ్యాపీయే... ఒకటి కొంటే ఏడు ఉచితం... బ్యాంకు ఇనిస్టెంటు కార్డులకు 10 శాతం డిస్కౌంట్ అనే రాతలతో ప్రజలను ఆకట్టుకొనే ఇలాంటి అనుచిత అసభ్య రాతలను చూసిన ప్రజలు, నిజమైన అంబేద్కర్ వాదులు, వారసులు అసహ్యించు కుంటున్నారు. ప్రతి చిన్న విషయానికి అంబేద్కర్ వీర వారసులమని తమకు తామే భాజా భజింత్రీలు వాయించుకునే కుహనా నాయకులకు ఈరోజు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అపచారం అవమానం కనిపించదా అని ఆత్మకూరు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ అవమానానికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని 24 గంటల్లో ఆపెక్సీని తొలగించకపోతే తామే తీసివేస్తామని అసలు సిసలైన నికార్సైన బాబాసాహెబ్ అంబేద్కర్ వాదులు హెచ్చరిస్తున్నారు.




# కొట్టాల చెరువు చెంచుగూడెం

## నీటి కష్టాలు పట్టించుకోని అధికారులు.

## గత నెలరోజుల నుంచి నీళ్ల రాక ఇబ్బంది పడుతున్న గూడెం ప్రజలు..



ఆత్మకూరు23,సెప్టంబర్, పల్లెవెలుగు, ఆత్మకూరు మండలం కొట్టాల చెరువు గూడెంలో నీళ్ల పైపులు పగిలిపోయి వాటిని బాగు చేయమని చెప్పి గత నెల రోజుల నుంచి గ్రామ సచివాలయంలోని అధికారులకు ఎన్నిసార్లు గ్రామ ప్రజలు మొరపెట్టుకున్న పట్టించుకోని పరిస్థితి... అందువలన ఈరోజు గ్రామంలోని గిరిజన నాయకులు ఆత్మకూరు ఎండిఓ గారిని కలిసి కొట్టాల చెరువు గూడెంలో ఉండే నీటి కష్టాల గురించి ఎండిఓ గారికి అర్జీ ఇవ్వడం జరిగింది.ఎండిఓ వెంటనే స్పందించి ఆ డిపార్ట్మెంట్ వారికి ఆ సమస్యను వెంటనే తీసుకెళ్లి కింది స్థాయి ఉద్యోగులకు కూడా ఫోన్ చేసి చెప్పడం జరిగింది. అతి తొందరలోనే మీయొక్క నీటి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో కొట్టాల చెరువు గూడెంలోని గిరిజన నాయకులు మరియు గ్రామ సర్పంచి నాగమ్మ మరియు పెద్ద బాలు నాయక్, శంకర్ నాయక్, శివ నాయక్, మల్లికార్జున నాయక్ పాల్గొనడం జరిగింది.

# మంచిర్యాల జిల్లాలో విద్యాశాఖ ఉన్నట్టా.? లేనట్టా.?

## తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక, (టీ.వీ.యు.వి) రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్.



మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 23, పల్లె వెలుగు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రైవేటు,కార్పొరేటు పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుల శ్రమను దోపిడీ చేస్తున్న యాజమాన్యాల తీరును నిరసిస్తూ ఈరోజు తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ( టీ.వీ.యు.వి ) ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ....రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలకు విద్యాశాఖ ఈనెల 21వ తేదీ నుండి దసరా సెలవులు ప్రకటించినా జిల్లాలో మాత్రం ఆ ఉత్తర్వులు అమలు కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు సెలవులు ప్రకటించినప్పటికీ కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు యధావిధిగా విధులకు హాజరు కావాలని, లేదంటే జీతాలు ఇవ్వమని భయభ్రాంతులకు గురి చేస్తూ ఉపాధ్యాయులను మానసికంగా హింసిస్తున్నారని అన్నారు. లేదని ఎవరన్నా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తిరగబడితే ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు.జిల్లా కేంద్రంలో కూతపాటి దూరంలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారి కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల కాసులకు కక్కుర్తిపడి ఉపాధ్యాయుల ఇబ్బందులను పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. ఇంకా కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ఉపాధ్యాయులతో వచ్చే 2025- 26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇప్పుడే ఇంటర్మీడియట్ అడ్మిషన్ చేయాలని ఆదేశాలు జారీ చేసి ఇంటింటికి తింపుతున్నా, పాఠశాల యజమాన్యాలను విద్యాశాఖ అధికారులు మాత్రం ఏమి అనకుండా తమకు సంబంధం లేదన్నట్టు వ్యవహరించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రతి ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలను తప్పక పాటించేలా కఠినమైన చర్యలు తీసుకుంటూ,విధులకు హాజరవుతున్న ఉపాధ్యాయులకు సెలవులను ప్రకటించేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక సంఘం ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బాలాజీ, విష?, రమేష్,సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవులలో ఇండ్లు జాగ్రత్త

## పండుగ వేళలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ప్రశాంతంగా దసరా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని

## నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 23 (పల్లె వెలుగు) వచ్చేనెల అక్టోబర్ 2 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్న దసరా పండుగ ఉత్సవాల సందరరేగా నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా దసరా నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా దసరా పండుగ సందరరేగా పాఠశాలలు కళాశాలలకు సెలవులు ఇచ్చిన నేపథ్యంలో పండుగ కోసం ఇతర గ్రామాలకు పట్టణాలకు వెళ్లే ముందు తమ తమ ఇండ్లను ఇంటిపక్క వాళ్లకు సమాచారం ఇచ్చి వెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పది రోజులపాటు సెలవులు ఇచ్చిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు పండుగ కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లిపోవడం అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలు తమ తమ సొంత గ్రామాలకు వెళ్లిపోవడం వల్ల దొంగతనాలు దోపిడీలు జరిగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో పోలీసులు హెచ్చరికలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దసరా సెలవులను సరదాగా విద్యార్థులు గడపాలని ఎక్కడ కూడా విలాసవంతమైన పర్యటనలు తల్లిదండ్రులకు తెలుపకుండా పిల్లలు బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు. దసరా పండుగ తో పాటు నవరాత్రి బతుకమ్మ సంబరాలను గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాలలోని ప్రజలు సంతోషంగా సుఖసంతోషాలతో దిగ్విజయంగా గడపాలని అనుమానితుల పట్ల అనుమానం వస్తే పోలీసులకు 100 ఫిర్యాదు చేయాలని పోలీసులు ఎప్పటికప్పుడు గ్రామాలలో పట్టణ ప్రాంతాలలో గస్తి పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ గట్టి నిఘ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో ఆర్టీసీ బస్టాండ్ లో రద్దీగా ఉన్న ప్రాంతాలలో ప్రయాణికులు తమతమ విలువైన వస్తువులు ఆభరణాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని తగిన జాగ్రత్తతో ఉంటే ప్రమాదాల నుంచి బయటపడే అవకాశం ఉంటుందని ఈ విషయం ప్రజలు గమనించాలని సూచించారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అందుకోసం గ్రామాలలో పట్టణాలలో మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు వార్డు కౌన్సిలర్లు రాజకీయాల కచ్చితంగా సి సి కెమెరాలను ఏర్పాటు చేసుకొని శాంతి భద్రతలకు దోహదపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పండుగ సందరరేగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు భయాందోళనకు గురికాకుండా నిరరేయంగా దసరా బతుకమ్మ సంబరాలను నిర్వహించుకుని సరదాగా దసరా సెలవులను పూర్తి చేసుకొని తిరిగి తమ తమ గమ్యాలకు చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# పొలం పిలుస్తోంది కార్యక్రమం

## పంట సాగు చేసిన ప్రతి తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి.ఏడీ ఏ కె రామ మోహన్ రెడ్డి.



ముద్దనూరు సెప్టెంబర్ 23 పల్లె వెలుగు రైతులకు జిప్సం అందుబాటులో ఉంది కావాల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలి.యమ్.ఏ .ఓ.మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి ముద్దనూరు మండలంలోని కమ్మవారిపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమములో ఎడిఏ కె. రామ మోహన్ రెడ్డి పాల్గోన్నట్లు మండల వ్యవసాయ వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ కె.రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పంట సాగుచేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి అన్నారు..పొలంలో కలుపు లేకుండా చూడాలని రైతులకు తెలిపారు.రైతులకు జిప్సం అందుబాటులో ఉంది అన్నారు.చౌడు పొలాలు ఉన్న చోట కావాల్సిన రైతులు జిప్సం తీసుకుని పంట పొలాలను సారవంతం చేసుకోవాలి అన్నారు.పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసి చేయించుకోవాలి అని సూచించారు.రైతులు అనవసరంగా ఎరువులు వాడరాదు అన్నారు.రైతు సోదరులు దుకాణాల్లో ఎరువులు,విత్తనాలు,పురుగు మందులు కొనుగోలు చేసిన తరవాత తప్పనిసరిగా నగదు బిల్లు తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు శిరీష ,ఆత్మ బిటియం.ఐ.రవి కుమార్ రెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది.





## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,కర్మాగార, గనులు భూగర్భశాఖామంత్రి గడ్డం వివేకానంద.

మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 23, పల్లె వెలుగు రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేద ప్రజలకు గూడు కల్పించే ఉద్దేశంతో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు చొప్పున కేటాయించి అర్హత గల లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హత కలిగి ఉండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానీ వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. గత 10 సంవత్సరాలలో అందని రేషన్ కార్డులను అర్హత గల ప్రతి ఒక్కరికి అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కొరకు 9 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. నూతన గనుల ఏర్పాటుపై ప్రభుత్వం నిర?యం తీసుకుందని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను అభివ ృద్ధి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించడం జరిగిందని, 50 కోట్ల రూపాయలతో అభివ ృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అమ ృత్ పథకం ద్వారా మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యావ్యవస్థను పటిష్టపరిచే చర్యలలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించి, దాదాపు 10 వేల మంది నిషా?తులైన ఉపాధ్యాయులను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఈ విద్య సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 10 లక్షల రూపాయల పరిమితితో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండలంలోని 82 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 6 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో నూతనంగా పునరుద్ధరించబడిన మెప్మా కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ లతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యాలయం 567 స్వయం సహాయక సంఘాలలోని 5 వేల 948 మంది మహిళా సభ్యులు సమావేశాలు, బ్యాంకు సంబంధిత కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివ ృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థిక స్వావలంబన పొందాలని, తమ కుటుంబ అభివ ృద్ధికి క ృషి చేయాలని తెలిపారు. మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సదుపాయం కల్పించి ఆర్థికంగా అభివ ృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల రూపాయల విలువైన బ్యాంకు లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవర్.



కేసముద్రం, సెప్టెంబర్ 23పల్లె వెలుగు వ ృత్తి రీత్యా ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న మండలం లోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కోప్పెరి క ృష్ణ? వ్యక్తి పోగొట్టుకున్న నగదును అందజేసి మానవత్వం చాటుకున్న ఘటన మంగళవారం కేసముద్రం మున్సిపాలిటి పరిధిలో చోటు చేసుకుంది. కేసముద్రం మున్సిపాలిటి పరిధిలోని బ్రహ్మంగారి తండాకు చెందిన బాధావత్ నవీన్ మున్సిపల్ పరిధిలోని ఓ బేకరీలో పని చేస్తూ మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికి వెళ్తున్న క్రమంలో పెట్రోల్ బంక్ సమీపంలో తన జేబులో నుంచి ఏడు వేల రూపాయలు పోగొట్టుకున్నాడు. తిరిగి మళ్లీ బేకర్ కి వస్తున్న క్రమంలో తన జేబులో చేయి పెట్టి చూడగా డబ్బులు లేకపోయేసరికి వెంటనే రోడ్డుపై అటు ఇటు తిరుగుతుండగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కొప్పెర క ృష్ణ పిలిచి ఏంటి వెతుకుతున్నావని అడగగా తన ఏడు వేల రూపాయలు జేబులో నుంచి ఎక్కడో కింద పడిపోయాయని చెప్పాడు. వెంటనే అతడు ఆ డబ్బులు నాకు దొరికాయని ఇదిగో తీసుకోమని ఇచ్చాడు. అతడి నిజాయితీకి పలువురు అభినందనలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి: ఐక్యత ఫౌండేషన్ చైర్మన్




వెల్దండ సెప్టెంబర్ 23 పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండల పరిధిలోని పలుగు తండాలో ఈనెల 24 బుధవారం ఉదయం 08:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు నిర్వహిస్తారు. ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో వన్ మెడి హబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత వైద్య కన్సల్టేషన్, అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేస్తామని తెలిపారు. పలుగు తండ గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సంకిరెడ్డి . రాఘవేందర్ రెడ్డి కోరారు.

## మహానంది మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా

మహానంది సెప్టెంబర్ 23 – మహానంది మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ ఈనెల 26 వతేదీ శుక్రవారం ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని అధ్యక్షతన జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున వాయిదా వేసినట్లు తెలిపారు.తిరిగి ఈనెల 29వ తేదీ సోమవారం సర్వసభ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు,అధికారులు గమనించాలని తెలిపారు.ఈనెల 26 వతేదీ లోపు మండల అధికారులు తమ శాఖల తాజా ప్రగతి నివేదికలు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు.

## వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు.

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 23, పల్లె వెలుగు ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్సెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యులు, ఇబ్బందిని నియమించి మందులను అందుబాటులో ఉంచి ప్రజల సంక్షేమం కొరకు తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిధిలో కొనసాగుతున్న క్యాంటీన్, మార్చురీ గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. దసరా సెలవులు ముగిసి పాఠశాల ప్రారంభం లోపు పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి అమ ృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకుల ద్వారా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, నివాస ప్రాంతాలలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి పి డి ఎస్ యు నూతన కమిటీ ఎన్నిక




కల్వకుర్తి సెప్టెంబర్ 23 (పల్లె వెలుగు) మంగళవారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో టౌన్ కమిటీని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడిగా %చీ%.కార్తీక్ (హిస్టారీ %×౮% విద్యార్థి ) , ప్రధాన కార్యదర్శిగా అనిల్ ( మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థి ) , ఉపాధ్యక్షుడిగా అరవింద్, సహాయ కార్యదర్శిగా విశాంత్, కమిటీ సభ్యులుగా ఆదిత్య శివ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు.

## జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు వరం

### -వ్యాపారులకు ప్రోత్సాహం

### -బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్23 బతుకమ్మ, దసరా పండుగకు ముందే ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేద కుటుంబాలు కూడా సంతోషంగా ఉండేలా జీఎస్టీ సంస్కరణలను అమలులోకి తెచ్చారని, జీఎస్టీ సంస్కరణలు పేదలకు వరమైతే..వ్యాపారులకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద కుటుంబాలకు రోజువారి ఖర్చులు తగ్గేలే విధంగా నిత్యవసర వస్తువులపై 5 శాతం నుంచి జీరో శాతం పన్నుల వరకు తగ్గించడం ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించే మెడిసిన్స్ ధరలు 12 శాతం నుండి 5 శాతం లేదా జీరో శాతానికి తగ్గాయని, ద్విచక్ర వాహనాలు, టీవీలు, ఏసీలు, సిమెంట్ ధరలు 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ద్వారా మధ్యతరగతి ప్రజానీకానికి ఉపశమనం లభించిందన్నారు. వ్యవసాయ యంత్రాలు, నీటిపారుదల పరికరాలు 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం ద్వారా రైతులకు వ్యవసాయ ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు. మోదీ ప్రభుత్వం ఎప్పటిలాగే రైతు స్నేహపూర్వక ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందన్నారు. మోదీ ప్రభుత్వం పేదలు, రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి కుటుంబాల %మీవీజు% అందరి జీవితాలను సులభతరం చేయడానికి జీఎస్టీలో 28 శాతం నుంచి 18 శాతానికి, 18 శాతం నుంచి 5 శాతానికి, 12 శాతం నుంచి 5 శాతానికి, 18 శాతం నుంచి జీరో శాతం వరకు భారీ తగ్గింపులు చేసిందన్నారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా ఎరేటెడ్ డ్రింక్స్, లగ్జరీ వస్తువులపై 40 శాతం పన్ను విధించారని, హెల్త్ %౦% ఇన్సూరెన్స్ పై జీఎస్టీ 18 శాతం నుంచి జీరో శాతానికి తగ్గించి పిల్లలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించే విధంగా మోదీ ప్రభుత్వం ద ృఢ సంకల్పంతో విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులకు జీఎస్టీ మినహాయింపు ఇచ్చిందన్నారు. పెట్రోల్, డీజిల్, హైబ్రిడ్ కార్లపై జీఎస్టీ 28 శాతం 18 శాతానికి తగ్గించిదని, త్రిచక్ర వాహనాలు, బైకులు, సరుకు వాహనాలు ఇవన్నీ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించబడ్డాయన్నారు. కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోతున్నారని, ఇటు తెలంగాణలోనూ..ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై విపరీతంగా ట్యాక్స్ లు వేస్తున్నారని మల్లారెడ్డి మండిపడ్డారు. విద్యుత్ చార్జీల పెంపు, ఇంధన ధరల పెంపు, మద్యం ధరల పెంపు, రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు, బస్సు చార్జీల పెంపు..ఇలా అన్నీ సామాన్యుడి జీవితాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివ ృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదని, పరిశ్రమలు కుదేలవుతున్నాయని మల్లారెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు.

## వివిధ వైద్య పద్ధతులకు ఆద్యం ఆయుర్వేద వైద్యం.”

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.




మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 23, పల్లె వెలుగు ప్రపంచంలోని వివిధ వైద్య పద్ధతులకు భారతీయ ఆయుర్వేద వైద్యం ఆద్యం పోసిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం 10వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆర్.ఎం.ఓ. భీష్మ, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... వివిధ రకాల వైద్య పద్ధతులకు భారతీయ ఆయుర్వేద వైద్యం పునాది లాంటిదని అన్నారు. నాచురోపతి, యునాని, యోగ ఇతర అనేక పద్ధతులను వినియోగించి అనేక రకాల వ్యాధులను తగ్గించడం జరుగుతుందని తెలిపారు. ఆయుర్వేద పద్ధతుల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించవచ్చని, ప్రతి నిత్యం యోగా చేయడం ద్వారా దైనందిన జీవితంలో ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. జిల్లాలో ఆయుష్ వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, మధుమేహం, రక్త పోటు, వివిధ రకాల వ్యాధులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





పల్లె వెలుగు

బుధవారం 24-09 -2025

# లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

**- లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు ఆదివాసీల సంఘాల ఐక్య పోరాటం.**

**- ఆదివాసి సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ**

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23, పల్లె వెలుగు** లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు, ఆదివాసీల సంఘాలు ఐక్య పోరాటం కొనసాగుతూనే ఉంటుందని, ఆదివాసి సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీం విగ్రహం వద్ద హలో ఆదివాసి, చలో భద్రాచలం ధర్మయుద్ధం పోస్టర్ ను ఆదివాసీల సంఘాల నాయకులతోఆవిష్కరించారు. చలో భద్రాచలం ధర్మ యుద్ధం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ సోమవారం వాజేడు మండలంలోని లోటు పిట గండి బీరమయ్య దేవాలయం వద్ద నుండి స్థానిక ఆదివాసి సంఘాలు ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ధర్మ యుద్ధం ప్రచార కార్యక్రమాన్ని ప్రతిఆది వాసి గ్రామంలో భద్రాచలం తరలివచ్చే విధంగా సంఘాలు, ప్రతి ఆదివాసి తన భుజాన వేసుకొని ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. లంబాడీలు ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల దశాబ్దాల కాలంగా 9 తెగల ఆదివాసీలు అన్ని రంగాల్లో తీవ్రంగా నష్టపోయారనితెలిపారు. ఇప్పటికైనా మేల్కొని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు, వర్గ విభేదాలను పక్కనపెట్టి, ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇంకా అనేక అంశాలపై జేపిసి చైర్మన్ రామకృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి,ఆదివాసి స్టూడెంట్స్ ఫోరం ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఆదివాసీ మహిళ జేఏసీ చైర్మన్ ముర్రం రామలక్ష్మి, ఇంకా వివిధ ఆదివాసి సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 23, పల్లె వెలుగు**జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. ప్రాంతంలో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...... 300 కోట్ల రూపాయల వ్యయంతో 650 పడకలతో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా జిల్లా కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రావు తో కలిసి ఆకస్మికంగా సందర్శించి జాతీయ రహదారి 63 నిర్మాణంలో భాగంగా కొనసాగుతున్న పనుల పురోగతి వివరాలను పరిశీలించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన అర్హులైన బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారులతో మాట్లాడి వారు వచ్చిన పనుల వివరాలను తెలుసుకున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని, దరఖాస్తులను నిబంధనలకు లోబడి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ములుగు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో" మెగా ఆయుర్వేద ఆరోగ్య శిబిరం"

**408 మంది లబ్ధిదారులు ఆయుష్ వైద్య సేవలను వినియోగించుకున్నారు.**



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 ( పల్లె వెలుగు** ములుగు జిల్లా లో 10వ జాతీయ ఆయుష్ దినోత్సవం సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆయుష్ శాఖ – ములుగు జిల్లా ఆధ్వర్యంలో "మెగా ఆయుర్వేద ఆరోగ్య శిబిరం" ములుగు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరం ద్వారా మొత్తం 408 మంది లబ్ధిదారులు ఆయుష్ శాఖ అందించిన వైద్య సేవలను వారు వినియోగించుకున్నారు. ముఖ్యంగా సంధివాతం, మోకాళ్ల నొప్పులు, వెన్నునొప్పి వంటి జాయింట్ సమస్యలు, అలాగే హైపర్ టెన్షన్, మధుమేహం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు ఈ శిబిరంలో ఎక్కువగా లబ్ధి పొందారు.ఈ శిబిరానికి జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ సంధ్యా మరియు జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ ఎన్. టీ చంద్ర ప్రజారోగ్యం, జాగ్రత్తలు మరియు ఆరోగ్య చైతన్యంపై విలువైన సందేశం అందించారు.ఈ శిబిరంలో డాక్టర్ పాషా, డాక్టర్ సుచిత్ర వైద్య సేవలు అందించగా, ఫార్మసిస్టులు ఉష, సంధ్య, హమీదా, సతీష్ పాల్గొన్నారు. అలాగే, ఎస్ ఎన్ ఓ పాషా కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగేయోగా ఇన్‌స్ట్రక్టర్లు శివ, హరిత, గిరివర్ధన్, రామకృష్ణ ప్రత్యేక యోగా తరగతులు నిర్వహించి, జూనియర్ కాలేజ్ విద్యార్థులకు శారీరక – మానసిక ఆరోగ్యంపై వారు అవగాహన కల్పించారు.

## ప్రభుత్వ వైద్యశాలలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టుఎంప్లాయీస్ పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

**నాలుగు నెలల జీతాలు రాక సామాజిక వైద్యశాల ముందు నిరసన తెలియజేసిన కార్మికులు**




**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 (పల్లె వెలుగు** ఏటూరు నాగారం తెలంగాణ మెడికల్ %డ%హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ (ట్రేడ్ యూనియన్ రాష్ట్ర స్టేట్ ఆర్గనైజేషన్ మాదరి నర్సింగరావు ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టుఎంప్లాయీస్ మరియు పారిశుధ్యంకార్మికులు కలసి ఆసుపత్రి ముందు 4 నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాదిరి నరసింహారావు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన ప్రభుత్వ అధికారులకు నాలుగు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే జీతాలు జారీ చేయని యెడల ఈనెల 16న పెద్ద ఎత్తున కార్మికులచే రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాదులో నిర్వహించిన ధర్నాకు అధికారులు స్పందించి అదే రోజు ఉన్నత అధికారులు కేవలం రెండు, మూడు రోజుల్లోనే పెండింగ్ జీతాలు విడుదల చేస్తామని హామీ ఇచ్చి వారం రోజులు అయిన విడుదల చేయలేదు.కావున ఈ రోజు ప్రభుత్వం %డ% అధికారులకు తెలియాలనే నిరసన కార్యక్రమాలు చేయడమైనది.రెండు రోజుల్లో ఇవ్వకుంటే భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ఉద్యమం తీవ్ర స్థాయిలో చేస్తామని డిమాండ్ చేశారు. ఏటూరు నాగారం సామాజిక వైద్యశాల కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిబూర సునీల్ కుమార్ సుధాకర్ కృష్ణ మురళి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రేవల్లి. సత్తయ్య ను పరామర్శించిన -ఎమ్మెల్యే

**ఆస్పత్రి వైద్య ఖర్చుల నిమిత్తం 5 వేల తక్షణ సహాయం అందజేత**



**వెల్దండ సెప్టెంబర్ 23 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రేవల్లి రాజు తండ్రి రేవల్లి సత్తయ్య అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రేవల్లి సత్తయ్య ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సత్తయ్య కు నాణ్యమైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట. వెంకటయ్య గౌడ్,పురుషోత్తం ,చారి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆదికర్మయోగి అభియాన్ శిక్షణ కార్యక్రమం

**ములుగు జిల్లా మాస్టర్ ట్రైనర్ కొండ చెంచయ్య హాజరై**



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 పల్లె వెలుగు** ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రం లోని రైతు వేదిక లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆదికర్మయోగి అభియాన్ శిక్షణ కార్యక్రమం ములుగు జిల్లా మాస్టర్ ట్రైనర్ కొండ చెంచయ్య ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీనివాస్ హాజరైనారు.ఆధికర్మ యోగి కార్యక్రమం అమలు లో భాగంగా మొదటి విడతలో మంగపేట మండలం లోని దోమెడ, బ్రాహ్మణపల్లి, చుంచుపల్లి, పురేడుపల్లి, కొత్తూరు మొట్లగూడెం ఐదు గ్రామ పంచాయితీ లను ఎంపిక చేయడం జరిగింది. ధర్తి ఆభా జన్ జాతీయ గ్రామీణ ఉత్కర్ష అభియాన్ పథకం ద్వారా 2025 నుండి 2030 వరకు దేశంలోని 1 లక్ష గిరిజన గ్రామాల స్పందనాత్మక పాలనను అందించడం ద్వారా గిరిజనుల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకరావాలని నిర్దేశించిన్నారు.క్షేత్ర స్థాయిలో 7 డిపార్ట్మెంట్స్ గిరిజన సంక్షేమ, విద్యా, పి ఆర్ %డ%రెడ్, ఆర్ డబ్ల్యు ఎస్, మెడికల్, విమెన్ %డ% చైల్డ్ వెల్ఫేర్, అటవీ శాఖ మరియు గ్రామం లోని స్వయం సహాయక సంఘాలు, గిరిజన యువత,పెద్దమనుషులు అంతా సమన్వయం తో పనిచేస్తే గ్రామాభివృద్ధికిపాటుపడాల్సివుంటుంది. గ్రామాల్లో వ్యక్తిగత, గ్రామ సమస్యలను గుర్తించి, ప్రణాళిక చేసి భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల శాఖకు నివేదిక ఇవ్వాలి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు అందిస్తున్న అన్ని పథకాలు పూర్తిస్థాయిలో అందేలాగ చూడడం కోసం, దేశవ్యాప్తంగా 20 లక్షల మందిని నాయకులు గా మార్చే మహోద్యమమే ఆదికర్మయోగి అభియాన్. ఈ కార్యక్రమంలో, బి ఎం టి లు, వెంకటస్వామి విద్య , పవన్ ఆర్ డబ్ల్యు ఎస్, విజయలక్ష్మి ఐ సి డి ఎస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకలను అరెస్టు చేయడం దురదృష్టకరం...

**- పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.**

**- మాజీ సర్పంచులను అరెస్టు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నాం.**

**- సానికొమ్ము రమేష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు**



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 ( పల్లె వెలుగు** సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం చేసుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేడారం వస్తున్న సందర్భంగా గ్రామ పంచాయతీల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేయడంతో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి ఆరోపించారు. గత రెండు సంవత్సరాల నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు చెల్లించడం లేదని, కాంగ్రెస్ మంత్రులను కలిసినా కూడా ప్రయోజనం లేకుండా పోయిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి కి నిధులు చెల్లించాలని వినతి పత్రం ఇచ్చిన కూడా ఇప్పటివరకు గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించలేదని, మాజీ సర్పంచులు మనోవేదనకు గురవుతున్నారని, అప్పులు పెరిగిపోతున్నాయని వారు నిరసన తెలియజేస్తే వాళ్లని ఈరోజు అరెస్టులు చేయడం బాధాకరమైన విషయమని తెలిపారు.సమ్మక్క సారలమ్మ తల్లులు పాలించిన జిల్లా ములుగు అని అలాంటి జిల్లాకు ఉద్యమాలు కొత్తేమీ కావని, తెలంగాణ ఉద్యమ సమయంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని తరిమి కొట్టిన రాయిని గూడెం సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు వస్తాయని రమేష్ రెడ్డి హెచ్చరించారు. ఈరోజు అరెస్ట్ అయిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను, మాజీ సర్పంచుల మద్దతుగా పోలీస్ స్టేషన్ వెళ్లి వారి మద్దతుగా నిరసన తెలిపారు.అరెస్టు అయిన వారు మాజీ సర్పంచ్ భూక్య పవన్ కుమార్, దాసరి రమేష్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, మాజీ సర్పంచ్ మోరే రాజన్న, మాజీ ఎంపిటిసి గొర్రె సమ్మయ్య, కవ్వంపల్లి బాబు, మేకల సంజీవ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, గండి కుమార్, దొడ్డ వెంకటరెడ్డి, వాంకుడోత్ రాందాస్, బాబు, గొర్రె రఘుపతి, సునావత్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## యాగంటిలో దేవస్థానం, పురావస్తు శాఖల మధ్య విభేదాలు

**బనగానపల్లె సెప్టెంబర్ 23** బనగానపల్లె లో ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయంలో దేవస్థానం అధికారులకు, పురావస్తు అధికారులకు పొసగడంలేదు. ఆలయ నిర్మాణంలో విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలు నిర్మాణ శైలి ఉండడంతోకేంద్ర ప్రభుత్వం ఆలయాన్ని పురావస్తు శాఖ అధీనంలో ఉంచారు. అందుకు సంబంధించి ఉద్యోగులను నియమించారు. అయితే ప్రస్తుతం ఆలయ మరమ్మతులను భక్తులు ఇచ్చిన వాటితో జరుగుతుంటే పురావస్తు శాఖ వారు నోటీసులు జారీ చేస్తున్నారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ పాండురంగారెడ్డి తెలిపారు. దేవాలయ మరమ్మత్తుల పనులను పురావస్తు అధికారులు అడ్డుకుంటున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఈవో అన్నారు. ఉమామహేశ్వర స్వామి ఆలయ లో వర్షం వస్తే గర్భగుడి మొత్తం వర్షంతో తడుస్తుందని ఆలయ ప్రధాన అర్చకుడు మహేష్ శర్మ తెలిపారు.గతంలో యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయం సంవత్సర ఆదాయము 60 లక్షలు 90 లక్షలు వస్తుండేది ఇప్పుడు యాగంటి ఆలయానికి నూతనంగా అసిస్టెంట్ కమిషనర్ పాండురంగారెడ్డి బాధ్యతలు తీసుకున్న తరువాత 5 నెలల కు గాను 2 కోట్ల 96 లక్షలు ఆదాయం వచ్చినట్లు అర్చకులు తెలిపారు.ఇదేగా ఉంటే ఈ సంవత్సరం కార్తీకమాసం, మహాశివరాత్రి ఉన్నాయని భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తారని యాగంటి ఆలయం 5 కోట్ల కు పై గా ఆదాయం వస్తుందని అసిస్టెంట్ కమిషనర్ పాండురంగారెడ్డి తెలిపారు. అయితే పురావస్తు శాఖ వారు మాత్రం పురావస్తు కట్టడాలు వాటి నిర్మాణ శైలిలో మార్పులు రాకుండా సంరక్షించాల్సిన బాధ్యత మాదేనని పురావస్తు శాఖ ఉద్యోగులు అంటున్నారు.



## మండల తెలుగుయువత అధ్యక్షుడిగా కరింబాషా

**పాములపాడు సెప్టెంబర్ 23 :** తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటు ఇంఛార్జి శివానంద రెడ్డి సార్ గారి, నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జీ గౌరు వెంకట రెడ్డి గారి మరియు ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారి ఆదేశాల మేరకు పాములపాడు మండల తెలుగుయువత అధ్యక్షుడిగా రుద్రవరం గ్రామానికి చెందిన షేక్ కరీంభాష ను నియమించినట్లు తెలిపారు

## పదవ జాతీయ ఆయుర్వేద దినోత్సవం నిర్వహణ.



**మహబూబాబాద్, సెప్టెంబర్ 23 :** మంగళవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో పదవ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో గల లయన్స్ భవన్ నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వెంకట్ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ వీరన్న, సెక్రటరీ రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంప్ ఇంచార్జ్, జిల్లా ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, ఈ శిబిరంలో 300 మందికి పైగా వైద్య సేవలు పొందారని, వచ్చిన వారికి వైద్య సేవలు అందించడంతో పాటుగా ప్రతిరోజు ఆచరించవలసిన కనీస యోగాసనాలు నేర్పించి, పాటించవలసిన ఆరోగ్య సూత్రాలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్లు రవికుమార్, పూజిత, సూర్యం, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్, సిబ్బంది కిషన్, రమేష్, ఇందుమతి, సజయ్, వీరన్న, శైలజ, స్వరూప, సుకన్య, యోగా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## స్లాట్ బుకింగ్ ద్వారా యూరియా పంపిణీ

**వెలుగోడు, సెప్టెంబర్ 23**వెలుగోడు మండలం లో నంద్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెలుగోడు, బోయరేవుల, మోతుకూరు, అబ్దుల్లాపురం, వేల్పనూరు గ్రామ రైతు సేవ కేంద్రాల్లో యూరియా పంపిణీని స్లాట్ బుకింగ్ విధానంలో నిర్వహించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాల వద్ద నీడయిన తాగునీరు వంటి కుర్చీలు ఏర్పాటు చేశారు.రైతు సేవ కేంద్రాలలో యూరియా పంపిణీని రెవెన్యూ, పోలీసు, మండల పరిషత్ సిబ్బంది సహకారంతో సజావుగా నిర్వహించారు. ఈ మేరకు తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్, వ్యవసాయ అధికారి స్వాతి, ఎస్ఐ సురేష్ పర్యవేక్షించారు.

# నంద్యాల జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన "వృత్తి "బృందం సభ్యులు





**ప్యాపిలి, సెప్టెంబర్ 23. :** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో అమలవుతున్న ప్రక ృతి వ్యవసాయ విధానాలపై లోతైన అవగాహన కోసం కర్నాటక రాష్ట్రం, బెంగుళూరు సిటీ, "వ ృత్తి " సంస్థ నుండి వచ్చినటువంటి నలుగురు (4 )సభ్యులతో కూడిన బ ృందం నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంలో మంగళవారం పర్యటించారు. "వ ృత్తి " అనేది గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్థిరత్వం, స్వయం సమ ృద్ధి మరియు జీవన ప్రమాణాల మెరుగుదల కోసం క ృషి చేసే సంస్థ. ఈ సంస్థ గ్రామీణ కుటుంబాలకు వివిధ ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ, వ్యవసాయం మరియు వ్యవసాయ ఆధారిత ప్రోత్సాహక చర్యలు, మరియు మార్కెట్ లింకేజీలు అందిస్తూ, ప్రధానంగా స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, యువత, మహిళలను బలోపేతం చేసి, స్థిరమైన ఆదాయం, మరియు గౌరవప్రదమైన జీవన విధానం సాధించడానికి దోహదపడుతుంది. "వృత్తి " క ృషి వలన అనేక కుటుంబాలు శాశ్వత జీవనోపాధి అవకాశాలు పొందుతూ ఆర్థిక భద్రతను అందుకుంటున్నాయి. ఈ క్షేత్ర సందర్శనలో భాగంగా ఏడీపీఎం అబ్దుల్ సలాం గారి నేత ృత్వంలో "వ ృత్తి " బ ృందం నంద్యాల ప్యాపిలి మండలంలోని పలు ప్రక ృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, ఇక్కడి రైతులు అనుసరిస్తున్న వినూత్న పద్ధతులను తెలుసుకున్నారు. ముందుగా ప్యాపిలి మండలం, బావిపల్లి, నేరెడుచెర్ల యూనిట్లకు చెందిన ఐసీఆర్పీలు కలిసి సాగు చేస్తున్నటువంటి ఏటియం (ఎనీ టైం మనీ) మోడల్ ను పరిశీలించారు. 1.20 ఎకరాల విస్తీర?ంలో 18 రకాల పంటల వైవిధ్యంతో సాగు చేస్తున్న విధానాలను వారు క్షుణ?ంగా పరిశీలన చేశారు. ప్రక ృతి వ్యవసాయంలో కీలకమైన తొమ్మిది సార్వత్రిక సూత్రాలను రైతు ఎలా అనుసరిస్తున్నారో, పంటల ఎంపికలో ఆయన అనుసరించిన పద్ధతులను బ ృందం సభ్యులు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. పంటల వైవిధ్యాన్ని, దాని ద్వారా సాధిస్తున్న విజయాలను బ ృందం ఎంతగానో మెచ్చుకుంది. ఆ తర్వాత అదే గ్రామంలో జలదుర్గం ప్రక ృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జ్ వెంకటప్ప సాగు చేస్తున్న %ూ%-గ్రేడ్ కంది పంటను బ ృందం వీక్షించింది. వెంకటప్ప అనుసరిస్తున్న అంతర పంటలు, సరిహద్దు పంటల ప్రయోజనాలను బ ృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ పద్ధతుల ద్వారా అదనపు ఆదాయాన్ని ఎలా పొందుతున్నారో రైతు వివరించారు. పలు పంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం సాధ్యమవుతుందని బ ృందం అభిప్రాయపడింది. తదుపరి, జలదుర్గం గ్రామంలో మహిళా సంఘాల సభ్యులతో వ ృత్తి సభ్యుల బ ృందం సమావేశమైంది. ఈ సందఠరేగా మహిళలు తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రక ృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడం వల్ల తమ కుటుంబ ఆరోగ్యం మెరుగుపడిందని, తక్కువ ఖర్చుతో పంట దిగుబడులు సాధ్యమయ్యాయని వారు వివరించారు. అలాగే గ ృహోపయోగానికి అవసరమైన కూరగాయలను తాము స్వయంగా పండించుకోవడం వల్ల ఖర్చు తగ్గిందని, ఆదాయం కూడా పెరిగిందని తెలిపారు. తరువాత క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నటువంటి ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది తో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ ృత్తి బ ృందం, కేడర్ సభ్యులు తమ బాధ్యతలు ఎలా నిర్వర్తిస్తున్నారో, రైతులతో వారు ఎంత సమీపంగా పని చేస్తున్నారు, శిక్షణలు ఏ విధంగా నిర్వహిస్తున్నారు అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. మరీ ముఖ్యంగా ఈ కార్యక్రమంలో భాగంగా బయో రిసోర్స్ సెంటర్ యజమాని రాశి పోగుల సుధాకర్ తో సెంటర్ యొక్క నిర్వహణ తయారు చేయు కషాయాలు, ద్రావణాలు మరియు గ్రోత్ ప్రమోటర్స్ మొదలగు ఇన్పుట్స్ ను రైతులకు ఏ విధంగా చేరవేస్తున్నారు, అలాగే రైతుల యొక్క స్పందన ఏ విధంగా ఉన్నది అనే వివరాలను అదేవిధంగా ఖర్చుల నిర్వహణ రిజిస్టర్లు ఏ విధంగా నిర్వహిస్తున్నది అడిగి తెలుసుకోవడం జరిగింది. రాబోవు రోజుల్లో బిఆర్సి సెంటర్లకు మంచి భవిష్యత్తు ఉన్నదని సుధాకర్ ఈ సందఠరేగా వ ృత్తి బ ృందం సభ్యులకు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వ ృత్తి బ ృందం సభ్యులు రాగిణి, రఘు, సందీప్, శరత్ లతో పాటు రైతు సాధికార సంస్థ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ జలాలుద్దీన్, ప్రకృతి వ్యవసాయ అదనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ సలాం , యం.యం.టి.యల్ భీమేష్, ఎన్.ఎఫ్.ఎ సునంద , ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది యమ్.టి లు, యూనిట్ ఇన్చార్జ్ లు, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

# పాములపాడు లో వైద్యఆరోగ్య శిబిరం



**పాములపాడు సెప్టెంబర్ 23 పల్లె వెలుగు**- స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాములపాడులోని, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల నందు వైద్యాధికారిణి డాక్టర్ ఈవీ.నాగలక్ష్మి దేవి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు- టీ.సరోజిని వర్జినియా, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందఠరేగా ఎంపీపీ- టీ.సరోజినీ వర్జీనియా మాట్లాడుతూ స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యముగా ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్క స్త్రీ ఆరోగ్య పరీక్షలు చేయించుకొనవలెనని కోరారు. మండల అభివ ృద్ధి అధికారి-ఎన్.చంద్రశేఖర్, మాట్లాడుతూ స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా గ్రామం, రాష్ట్రం మరియు దేశము కూడా ఆరోగ్యముగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్-డాక్టర్ కాంతారావు నాయక్ మాట్లాడుతూ క్యాన్సర్ మొదలైన అసంక్రమిక వ్యాధులు, రక్తపోటు, మధుమేహం వంటి జీవనశైలిలో మార్పులు మొదలైన వాటిని ముందస్తుగా ఆరోగ్య పరీక్షల చేయించుకోవడం ద్వారా తొందరగా గుర్తిస్తే వ్యాధితీవ్రతను తగ్గించుకొని ఆరోగ్యంగా జీవించ వచ్చని అన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ సంచార చికిత్స ప్రోగ్రామ్-డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి నంద్యాల జిల్లా మరియు దేశ వ్యాప్తంగా జరుగుతున్న, ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ ఉపయోగించుకొని ఆరోగ్య భారత దేశాన్ని నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీల వ్యాధి నిపుణులు %ఒ% పి.హెచ్.సి డాక్టర్-ఇవి.నాగ లక్ష్మీ దేవి, జనరల్ ఓ.పి డాక్టర్- ఎం.మహమ్మద్ బేగ్, దంత వైద్య నిపుణులు- డాక్టర్ రజనీ, కంటి వైద్య నిపుణులు-డాక్టర్ పి.షేక్షావలి, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్- డి.సావిత్రి లు వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఇవ్వడం జరిగింది. పోషకాహార ప్రదర్శనను లలితా ప్రభావతి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమమును పురస్కరించుకొని హాజరైన ప్రజలకు క్యాన్సర్, టీ.బీ.వ్యాధి, లెప్రసీ, జీవనశైలిలో వచ్చే వ్యాధులు, బిపి, మధుమేహం వంటి వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధికి చికిత్స తీసుకుంటున్న వారికి ఉచితముగా పోషక ఆహార కిట్లు, మరియు మీగత వ్యాధిగ్రస్తులకు ఉచితముగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందఠరేగా అందరికీ ఆయుష్మాన్ భారత్ కార్డులు, పీఎం జేఏవై ఈ కేవైసీ- కి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ, హెల్త్ సూపర్వైజర్లు-జి.అన్నమ్మ, జి.మల్లికార్జున, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి- మద్దయ్య, సిహెచ్ఓ లు - కే.రేణుకాదేవి, మమత, సునీత రాణి,రత్నమ్మ, స ృజన, మాళవిక, ప్రియాంక, నాగ భారతి, ప్రమీల, శిరీష ఫార్మసిస్టు-ఎస్.మూసా సలాం, క్షయ వ్యాధి చికిత్స పర్యవేక్షకుడు రవి కుమార్, పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఎంఎన్ఓ లు ఎన్.శాలు, సి.హరిక ృష?,అందరు ఆరోగ్య కార్యకర్తలు, ఎమ్ ఎల్ హెచ్పి లు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు బి.శివలక్ష్మి, వైద్య సిబ్బంది, పాల్గొనడం జరిగింది.

# పిల్లలు అంగన్వాడిలో.. టీచర్ షాపింగ్ మాల్ లో
# నియోజకవర్గంలోని ఓ అంగన్వాడి టీచర్ వింత ఉద్యోగం

**ఇష్టానుసారంగా విధులకు హాజరు..**
**గతంలో ఈమెపై ఫిర్యాదులు**
**పట్టించుకోని సంబంధిత అధికారులు**

**ఆదోని ప్రతినిధి,సెప్టెంబర్ 23, పల్లె వెలుగు** కర్నూలు జిల్లాలోని ఓ నియోజకవర్గం ఉన్న ఒక్క గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో టీచర్ వింత ఉద్యోగం చేస్తుందని చెప్పవచ్చు. అదేమిటంటే ఆ గ్రామంలో అంగన్వాడి టీచర్ గా విధులు నిర్వహిస్తున్న ఆమె ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగ సమయంలో కూడా నియోజకవర్గం లో ఉన్న షాపింగ్ మాల్ లో కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పిల్లలంతా అంగన్వాడి కేంద్రంలో ఉండగా వారి యోగక్షేమాలు చూడాల్సిన అంగన్వాడి టీచర్ అందుకు విరుద్ధంగా ఆమె వ్యక్తిగత పనిలో నిమగ్నమవుతున్నారని ఆ గ్రామంలో ఉన్న ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో కూడా ఆ అంగన్వాడీ టీచర్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు సైతం చేయడం జరిగింది. అంగన్వాడి కేంద్రం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కేంద్రంలో ఉన్న పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు, వారి యోగక్షేమాలు చూసుకోవాల్సిన బాధ్యత టీచర్, ఆయ పై ఉంది. కానీ ఇవేమీ పట్టని ఆ టీచర్ ఉద్యోగ సమయంలో కూడా ఆమె కట్టుకున్న భర్తకు, పిల్లలకు షాపింగ్ మాల్ కి వెళ్లి షాపింగ్ చేస్తుందంటే ఏ స్థాయిలో ఆమె విధులు నిర్వహిస్తుందో అందరికీ అర్థమవుతుంది. ఇదేమిటని విచారణ చేస్తే ఉదయం గంట తరువాత ఆమెకి ఇష్టం వచ్చినప్పుడు విధులకు హాజరవుతుందని తెలుస్తుంది. ఇవన్నీ ఒక్క ఎత్తు అయితే ఆమె ఏదైనా పనిమీద వెళ్లాలన్నా ఆమె పై అధికారులకు తెలిపి లేదా తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే ముందు రోజే సెలవు అయిన తీసుకోవాలి కానీ ఆమె అవేమి పట్టనట్టు సొంత పనులకు సైతం ఉద్యోగ సమయాన్ని వాడుకుంటూ ముందుకు సాగుతూ ఉన్నారు. గతంలో కూడా ఆమెపై చాలా ఫిర్యాదులు అధికారులకు గ్రామస్తులు ఇవ్వడం జరిగింది. పట్టించుకోవాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలుస్తుంది. కానీ అలాంటి కేంద్రాలపై తమకు ఫిర్యాదులు అందితే శాఖ పరమైన చర్యలకు సిద్ధంగా ఉన్నామని ఆ శాఖలో ఉన్న ఓ ఉన్నతాధికారి తెలుపుతున్నారు. కానీ ఈ విధంగా చేయడం వల్ల గ్రామాలలో ప్రజలకు అంగన్వాడి కేంద్రాలపై ఏమాత్రం నమ్మకం రాదు అని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఇలాంటివారిని గుర్తించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పూర్తి వివరాలతో మరొక కథనం మీ ముందుకు నంది పత్రిక అందిస్తుంది. అప్పటివరకు వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది




# వేంపెంటలో కొండచిలువ సంచారం



**పాములపాడు,సెప్టెంబరు23 పల్లె వెలుగు** మండల పరిధిలోని వేంపెంట గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు కొండచిలువ సంచరించింది. కొండచిలువ సంచరాన్ని గమనించిన కాలనీవాసులు వీడియో లో బంధించారు. ఇదిలా ఉండగా కొండచిలువ సంచరించడంతో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు.వెలుగోడు అటవీశాఖ అధికారులకు ఫోన్లో సమాచారం అందించగా స్పందించలేదు. కాగా కొండచిలువ సంచరించడంతో కాలనీలోని మహిళలు, చిన్నారులు అటు వైపు వెళ్ళేందుకు భయాందోళన చెందుతూ రాత్రి వేళలో బయటకు రాలేని పరిస్థితి నెలకొంది

# సమయపాలనటించాలి
## - ఎంపీడీఓ మేరీ



**కొత్తపల్లి- పల్లె వెలుగు:** సచివాలయ సిబ్బంది ప్రభుత్వం నియమించిన సమయపాలన పాటించాలని ఎంపీడీఓ మేరి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ముందుగా రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సిబ్బంది సమయ పాటించకపోతే శాఖపరమైన చర్యలు ఉంటాయన్నారు. సిబ్బందిలో ఏవరైనా పనులపై బయటి పోతే మూమెంట్ రిజిస్టర్లో బయటికి వెల్లే సమయం. వచ్చే సమయం రెండు నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహించే సర్వేలను తప్పకుండా పూర్తిచేయాలని చెప్పారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఆమె వెంట డీప్యూటీ ఎంపీడీఓ సుబ్బరావు ఉన్నారు.

## ఆళ్లగడ్డ అమ్మవారి శాలలో రెండవ రోజు
## శ్రీ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన వాసవాంబ



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 23 పల్లె వెలుగు**ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. రెండవ రోజు అయిన మంగళవారం అమ్మవారు శ్రీ అన్నపూరా?దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని తమిళనాడు కు చెందిన అలంకార నిపుణులు సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో స్వరా?భరణాలతో అలంకరించి అలంకార మండపంలో కొలువు తీర్చారు. అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా దసరా నవరాత్రి ఉత్సవాల సందఠరేగా యాగశాలలో మూల మంత్ర జపము, లలితా సహస్రనామం కుంకుమార్చన, ఏకాదశ రుద్రాభిషేకం, మరియు నవగ్రహ జపాలు నిర్వహించబడ్డాయి. అనంతరం ధూప దీప నైవేద్యాలు సమర్పించి మంగళహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవి శెట్టి హరీష్ బాబు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మద్దిలేటయ్యదేవాలయంలో
## కాత్యాయని అమ్మ వారుగా దర్శనం.



**బేతంచెర్ల సెప్టెంబర్ 23 (పల్లె వెలుగు**బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పొలిమేరలలో వెలసిన శ్రీ మద్దిలేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో దసరా నవరాత్రుల్లో రెండవ రోజైన మంగళవారం నాడు కాత్యాయని దేవి అలంకారంలో, శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారు దర్శనమిచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్





**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ . పల్లె వెలుగు**:నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ప్రజలు ఆపద సమయాల్లో అందించే మెడికల్ రీయబర్స్మెంట్ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు 20 మంది లబ్ధిదారులకు 15 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ సందఠరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 15 లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు . కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు . నంద్యాల టౌన్ , నంద్యాల మండలం మరియు గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు . ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ లతో పాటు ఫిరోజ్ , ఫయాజ్ లకు ప్రజలు క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , కామిని మల్లికార్జున , చిన్నంశెట్టి శ్రీనివాసులు , షేక్ మున్న , గోవిందు నాయుడు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు



# దసరా సెలవులకు ఉళ్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు చేవట్టి చోరీలకు అడ్డుకట్ట వేయండి.

## పోలీసులతో సహకరించి జిల్లా పోలీసుశాఖ చేసే సూచనలు పాటించాలని విజ్ఞప్తి. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి

దసరా సెలవుల నేపథ్యంలో సొంత ఊళ్లు, ప్రాంతాలకు వెళ్ళే జిల్లా ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.అహర్నిశలు కష్టపడి సంపాదించిన సొమ్ము, విలువైన వస్తువులు దొంగల బారిన పడకుండా ఊళ్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇళ్ళకు తాళం వేసి సొంత గ్రామాలకు వెళ్లే ప్రజలు , విహార యాత్రలకు వెళ్లేవారు ఇళ్ళల్లో విలువైన బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, డబ్బులు ఉంచి వెళ్లకూడదన్నారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో గానీ... లాకర్లు లేని ప్రజలు వాటిని తమకు బాగా తెలిసిన నమ్మకమున్న వారి ఇళ్ళల్లో లేదా బంధువుల ఇళ్ళల్లో భద్రపరుచుకోవాలన్నారు.ఒకవేళ... విలువైన వస్తువులు బ్యాగులు/ సూట్ కేసులలో తమ వెంట తీసికెళ్లాలనుకుంటే ప్రయాణ సమయాలలో బస్సులు, రైళ్లు, ఆటోలు లేదా ఇతర వాహనాలలో వెళ్లేటప్పుడు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి బయట/వరండా లేదా ఇంట్లో కనీసం 1 లేదా 2 లైట్లు వేసి వెళ్లాలి. బాగా నమ్మకమున్న ఇరుగు పొరుగు వారిని మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పి వెళ్లాలన్నారు. సాధ్యమైనంతవరకు పట్టణ వాసులు తమ ఇండ్లకు సి.సి. కెమెరాలను అమర్చుకొంటే మంచిదన్నారు. సీసీ కెమెరాలు అన్ లో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఆయా కాలనీల సంక్షేమ సంఘాలు దసరా పండుగ సెలవులు ముగిసే వరకు రాత్రి సమయాల్లో గస్తీని ఏర్పాటు చేసుకుంటే మంచిదని, దొంగతనాలు అరికట్టవచ్చన్నారు.ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, గ్యాస్ స్టవ్ రిపేర్ పేరిట అపార్ట్మెంట్ లకు వచ్చే అనుమానిత వ్యక్తులను అనుమతించ కూడదన్నారు. కాలనీలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతూ వుంటే సమీప పోలీస్



స్టేషన్ కు లేదా డయల్ 100/112 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. తగిన జాగ్రత్తలు పాటిస్తూ దొంగతనాలను అరికట్టడానికి జిల్లా ప్రజలు జిల్లా పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

## బ్రహ్మచారిణి దుర్గగా దర్శనమిచ్చిన శ్రీ కామేశ్వరి అమ్మవారు

### వర్షం కారణంగా గ్రామోత్సవం రద్దు చేసిన ఆలయ అధికారులు

### నేడు చంద్రఘంట దుర్గగా శ్రీ కామేశ్వరి అమ్మవారు



మహానంది సెప్టెంబర్ 23 పల్లె వెలుగు :- మహానంది పుణ్యక్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 2 వరోజు బ్రహ్మచారిణి దుర్గగా శ్రీ కామేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ కామేశ్వరి అమ్మవారి మూలమూర్తి మహాగౌరి దుర్గ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.తెల్లవారుజామున శ్రీ కామేశ్వరీ అమ్మవారి మూలమూర్తికి అభిషేకార్చనలు, ప్రత్యేక అలంకారం,మహా మంగళహారతులు వైభవంగా నిర్వహించారు.యాగశాలలో పూజా దాతలచే వేదపండితులు,రుత్వికులు శత చండీయాగం,హెూమాలు,సామూహిక కుంకుమార్చన పూజలు,కూష్మాండ బలి,బాల పూజలు నిర్వహించారు.సాయంత్రం శ్రీ కామేశ్వరి అమ్మవారికి బ్రహ్మచారిణి దుర్గగా కొలువుదీర్చి వేదపండితులు వేదమంత్రాలతో సహస్ర దీపాలంకరణ సేవ,అష్టవిధ మహా మంగళహారతులు వైభవంగా నిర్వహించారు.వర్షం కారణంగా జరగవలసిన బ్రహ్మచారిణి దుర్గాలంక ృత గ్రామోత్సవం ఆలయ అధికారులు రద్దు చేస్తారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు,దేవస్థానం పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,సుబ్బారెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,దేవస్థానం అధికారులు,సిబ్బంది,పూజా దాతలు పాల్గొన్నారు.



## గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవి మాత దేవి..



వెలుగోడు సెప్టెంబరు 23 పల్లె వెలుగు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల వేడుకలు జనసాంద్రతతో, భక్తులతో ఘనంగా జరుగుతున్నాయి. ఈ దసరా ఉత్సవాలలో రెండో రోజు ప్రత్యేకంగా శ్రీ గాయత్రీ దేవి అలంకరణ నిర్వహించడం విశేషం.ఈ రోజు భక్తులు శ్రీ గాయత్రీ దేవికి పూజలు, అర్చనలు చేసి ఆధ్యాత్మిక శాంతి, సాఫల్యం కోసం ప్రార్థనలు చేశారు. దేవస్థానంలో ప్రత్యేక పూజా విధానాలు, హెూమాలు, భక్తి గీతాలు, వేదపాఠాలు నిర్వహించబడ్డాయి. ఆలయం శుభ్రమైన వాతావరణంలో అలంకరించబడిందని, భక్తులు సంత ృప్తిగా పూజల్లో పాల్గొన్నారని దేవస్థానం అధికారులు తెలిపారు. ఈ సందర్భంలో ప్రత్యేకంగా యువత, మహిళలు, పెద్దలందరూ దేవస్థానానికి వచ్చి పూజలు చేసి, దసరా ఉత్సవాల ఆనందాన్ని సంత ృప్తిగా ఆస్వాదిస్తున్నారు. భక్తులతో పాటు స్థానికులు, పర్యాటకులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతున్నారు.దేవస్థానం ప్రతినిధులు, భక్తులతో కలిసి ఈ పండుగను సాంప్రదాయానికి అనుగుణంగా, శ్రద్ధతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారు భవిష్యత్తులో మరిన్ని సాంస్క ృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించి సమాజానికి ఆధ్యాత్మిక సేవ అందిస్తామని చెప్పారు. దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు తదుపరి రోజుల్లో కూడా వివిధ అలంకరణలు, ప్రత్యేక పూజలతో కొనసాగనున్నాయి. భక్తులు ఆధ్యాత్మిక ఆనందంతో ఆలయాన్ని సందర్శించాలని దేవస్థానం ఆహ్వానిస్తోంది

## దసరా సందర్భంగా దేవాలయాల పరిసర ప్రాంతాల్లో మరియు మున్సిపల్ వార్డులను రెండు పూట్ల శుభ్రపరచాలి

### - ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 23 పల్లె వెలుగు దేవీ నవరాత్రుల దసరా ఉత్సవాలు పురస్కరించుకొని పలు ప్రాంతాల నుండి ప్రొద్దుటూరుకు భక్తులు చేరుకుంటారని, అలాగే భక్తులు పలు ఆలయాలను దర్శించుకుంటారని, దేవీ నవరాత్రుల ఉత్సవాలకు దేశంలోనే ప్రాముఖ్యత కలిగిన ప్రొద్దుటూరు పట్టణము నందు భక్తులకు అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు నందు, అలాగే ఆలయాలు ఉన్న ప్రాంతాలలో ప్రతిరోజు రెండు పూటలా రోడ్లు, కాలువలు శుభ్రపరిచి ప్రజలకు అసౌకర్యం కలగకుండా మరియు అకాల వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని మంగళవారం ఉదయం ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ కు 13వ వార్డు కౌన్సిలర్ ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఇరాన్ఁ భాష వినతిపత్రం అందజేశారు.

## దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు లక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 23 పల్లె వెలుగు ఆళ్లగడ్డ స్థానిక విశ్వరూప నగర్ శ్రీశ్రీశ్రీ కాళికామాత దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అమ్మవారు లక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు ఉభయ దారులుగా బండికట్ల రామక ృష? ఆచారి ధర్మపత్ని బండి కట్ల లీలావతి. బండి కట్ల వరప్రసాద్ ఆచారి ధర్మపత్ని బండి కట్ల నాగేశ్వరి మరియు నందికుంట సాయన్నచారి ధర్మపత్ని సుబ్బమ్మ లు అమ్మవారికి ఉబదారులుగా పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా బండికట్ల వరప్రసాద్ ఆచారి 23 వేల రూపాయలు విలువచేసే బంగారు మంగళసూత్రం ను అమ్మవారికి బహుకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళ కమిటీ సభ్యులు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు శ్రీశ్రీశ్రీ కాళికామాత దేవాలయం నందు రెండవ రోజు సాయంత్రం తిరుపతి న ృత్య ప్రదర్శకులు జయశ్రీ సంకీర్తన ఇరువురి న ృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



## పరిధి దాటి వైద్యం.. ప్రజల ప్రాణాలతో చెలగాటం

### - ఆర్ఎంపీల మెడికల్ దందా..
### - ప్రథమ చికిత్సాలయాల్లో హద్దులు దాటుతున్న పరీక్షలు
### - పరిమితికి మించి యాంటీబయాటిక్స్ వాడకం
### - యధేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు




పెండ్లిమర్రి మండలం సెప్టెంబర్ 23 పల్లె వెలుగు ప్రస్తుతం ప్రాథమిక వైద్య చికిత్సల పేరుతో ఫస్ట్ఎయిడ్ సర్టిఫికెట్లను పొందినవారు వైద్యుల అవతారం ఎత్తేశారు. కాలు తెగినా కట్టు కట్టాలే తప్ప కుట్లు వేయడానికి అర్హత లేని వారు డాక్టర్ బోర్డులు పెట్టుకుని క్లినిక్లు, ల్యాబ్లను నిర్వహిస్తున్నారు. మరి కొంతమంది మెడికల్ షాపులు, ఆసుపత్రులు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.పెండ్లిమర్రి మండలంలో వెల్లటూరు, నందిమండలం, గంగనపల్లె, మిట్టమీదపల్లె గ్రామాల్లో దాదాపుగా పది ప్రథమ చికిత్సా కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు ఎంబీబీఎస్ వైద్యులను మించి చికిత్సలను చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అనారోగ్యంతో వచ్చిన అమాయక ప్రజలను అందినకాడికి దోచుకొంటూ అవసరం ఉన్నా లేకున్నా హద్దులు దాటి అనవసరమైన పరీక్షల పేరుతో మెడికల్ దందా చేస్తున్నారు.చిన్నచిన్న రోగాలకు సైతం అధిక డోసులతో ఇంజక్షన్లు వాడడమే కాకుండా పరిమితికి మించి యాంటీబయాటిక్స్ వినియోగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిసినా చట్టాన్ని సైతం లెక్కచేయకుండా రాయచోటి, ప్రొద్దుటూరు, కదిరి పట్టణాల్లోని తమకు అనుకూలమైన పరీక్షా కేంద్రాలకు పంపించి లింగ నిర్ధారణ పరీక్షలు చేపిస్తూ పెద్ద మొత్తంలో నగదు దోచుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## ట్రావెల్స్ బస్సు- బైక్ ఢీ..

### టెక్నికల్ అసిస్టెంట్ కు తీవ్ర గాయాలు



పాములపాడు,సెప్టెంబరు23పల్లె వెలుగు మండల పరిధిలోని రుద్రవరం గ్రామ సమీపంలో జాతీయ రహదారి-340సీ పై ట్రావెల్స్ బస్సు బైక్ ఢీకొన్న సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి.పాములపాడుకు చెందిన ఇశ్రాయేలు రాజు మిడుతూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం నందు టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా బైక్ పై ఇశ్రాయేలు రాజు మిడుతూరు నుంచి పాములపాడుకు వస్తుండగా మార్గమధ్యలో రుద్రవరం సమీపంలో ఆత్మకూరు నుంచి కర్నూలు వైపు వెళ్తున్న టీఎన్ 67బీజడ్ 0433 గల ట్రావెల్స్ బస్సు అతివేగంతో ఢీకొంది.ఈ ప్రమాద సంఘటనలో ఇశ్రాయేలు రాజు కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆత్మకూరు సీహెచ్ సీ వైద్యశాలకు తరలించారు.సమాచారం అందుకున్న పాములపాడు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## రు 204 కోట్ల నిధులతో టీజీపీ కాల్వ మరమ్మత్తులకు ప్రతిపాదనలు



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 23 పల్లె వెలుగు ఆళ్లగడ్డ టీజీపీ సబ్ డివిజన్ పరిధిలో తెలుగుగంగ ప్రధాన కాలువ సామర్థ్యం పెంపు కోసం రూ .204 కోట్ల నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుగుగంగ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురలీక ృష? తెలిపారు. మంగళవారం ఆయన ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని తెలుగుగంగ ప్రధాన కాలువను పరిశీలించారు. ప్రధాన కాలువ 10కి.మీ నుండి 96.13 కిలోమీటర్ వరకు పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేసి కాలువలో నీటి సామర్థ్యం పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తెలుగు గంగ ప్రాధన కాలువ వెంట తిరిగి చేశామని అక్కడక్కడ గేట్లు. బండ్ల వెడల్పు లైనింగ్ రివిట్ మెంట్ తదితర పనులు చెయ్యాల్సి ఉందన్నారు. ప్రభుత్వం నుండి అనుమతి లభించిన వెంటనే పనులు పూర్తి చేసి రైతులకు నీటి కొరత లేకుండా చూస్తామని ఆయన వివరించారు.

## దసరా సెలవులకు ఊరికి వెళ్తున్నారా - జాగ్రత్తలు పాటించండి.

### నేరేడుమెట్ సీఐ సందీప్ కుమార్






నేరేడుమెట్ పల్లె వెలుగు 23 నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న సీఐ సందీప్ కుమార్, ప్రజలకు ముందస్తుగా దసరా పండుగ శు భాకాంక్షలు తెలియజేస్తూ దొంగతనాల నివారణ గురించి మా పోలీస్ స్టేషన్ తరపున కొన్ని ముఖ్య సూచనలు. పండగకు ఊరు వెళ్ళేటప్పుడు ఇంట్లో ఎలాంటి విలువైన వస్తువులు అనగా బంగారం, వెండి వస్తువులు మరియు నగదు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంట్లో ఉంచరాదు. సాధ్యమైనంత వరకు బ్యాంకు లాకర్లలో ఉంచడం గాని వెంట తీసుకు వెళ్ళడం గానీ చేయవలెను. మీ ఇంటి మెయిన్ డోర్ కి తాళం వేసి కర్టెన్ ను అడ్డుగా ఉంచవలెను మరియు ఇంట్లో లైట్ వేసి, వరండాలో బట్టలు ఆరేసి ఉంచగలరు. పాలవారికి, పేపర్ వేసే వారికి వద్దని చెప్పగలరు. ఇరుగుపొరుగు వారికి ఇంటిని చూస్తూ ఉండమని చెప్పగలరు. పండుగలకు ఊరు వెళు తున్నప్పుడు బస్సులు ఎక్కే క్రమంలో, దిగే క్రమంలో మరియు బస్సులలో బ్యాగులు లో నుంచి, జేబులో నుండి విలువైన వస్తువులను దొంగిలించే ప్రమాదం ఉన్నది కావున జాగ్రత్త వహించగలరు. మీ ద్విచక్ర వాహనాలకు లాక్ వేసి పార్కు చేయగలరు. మీరు ఒకవేళ ఊరు వెళ్తే అట్టి విషయాన్ని పోలీస్ స్టేషన్ లో తెలపగలరు. మీ ఇంటికి మరియు మీ మీ నేరేడ్మెట్ పోలీస్ కాలనిలో కెమెరాలు ఏర్పాటు చేసుకోగలరు. పై జాగ్రత్తలను పాటించి దొంగతనాల నివారణలో పాలుపంచుకోగలరు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా దసరా నవరాత్రులు:

### గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవి మాత దేవి:



సిరివెళ్ల:-పల్లె వెలుగు మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారంశరన్నవరాత్రుల సందర్భముగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంక దార సునీల్, ప్రధాన కార్యదర్శి నాగేళ్ళ సురేష్ కుమార్ ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహిం చారుదసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం శ్రీ కన్యకా పరమే శ్వరి దేవి గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం సేగు వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ పూజా, రాత్రి బిళ్ళ కంటి రామ్ చరణ్ దంపతుల చేత ఆలయ అర్చకులు వి చెన్న కేశవ శర్మ పూజా కార్యక్రమాల ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పాలకవర్గం, కమిటీ మెంబర్లు ,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు భువనగిరి క ృష?మోహన్, గౌరవ అధ్యక్షులు శేగు క ృష?మూర్తి, ఉపాధ్యక్షులు శేగు బాలక ృష? మూర్తి ,పాలక వర్గం, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యు లు, సిరివెళ్ల మండల అర్య వైశ్య సంఘం అధ్యక్షులు నాగేళ్ల గురు ప్రసాద్, సెక్రెటరీ మేడా రామక ృష?, కోశాధికారి వంక దార విశ్వనాథం , సహాయ కోశాధికారి ఆళ్లగడ్డ జనార్ధన్ విరితో పాటు మెంబర్లు పాల్గొన్నారు. ఆర్య వైశ్యులు, మహిళలు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## గాయత్రీ దేవిగా శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారు



మహానంది సెప్టెంబర్ 23 (పల్లె వెలుగు - మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో వెలిసిన శ్రీ అంకాల పరమేశ్వరి దేవి ఆలయంలో దసరా మీశరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.రెండవ రోజు శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారికి అర్చకులు అభిషేకార్చనలు,కుంకుమార్చన,హెూమాలు,పల్లకి సేవ నిర్వహించారు.రాత్రి విప్లవ నారాయణ ఆచారి ప్రవచనాలు చేశారు.ఈ కార్యక్రమంలో పూజా దాతలు బాలిశెట్టి నారాయణ లక్ష్మీదేవి,బాలిశెట్టి వంశీక ృష్ణ శిరీష దంపతులు,ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఉల్లి మధు,యర్రగుంట్ల బాలయ్య,లక్కాకుల చిన్నకాశయ్య,పులిబండ్ల మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో రెండవ రోజు దసరా మహోత్సవాలు



**శ్రీశైలం సెప్టెంబర్ 23పల్లె వెలుగు** దసరా మహోత్సవాలలో భాగంగా రెండవ రోజైన ఉదయం అమ్మవారికి ప్రాతఃకాల పూజలు, విశ్లేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష'నాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష'నములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు జరిపించబడ్డాయి. అనంతరం రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి. అదేవిధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీ హోమం జరిపించబడుతాయి. రాత్రి 9.00గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీపూజలు జరుగనున్నాయి.

**కుమారి పూజ** దసరా మహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారి పూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం





**బ్రహ్మచారిణి అలంకారం** ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా సాయంత్రం శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని బ్రహ్మచారిణి స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది. నవదుర్గలలో ద్వితీయ రూపమైన ఈ దేవిని పూజించడం వల్ల విశేష ఫలితాలు కలగగడంతో పాటు సర్వతా విజయాలు లభిస్తాయి. బ్రహ్మచారిణి ఉపాసన వలన త్యాగ, వైరాగ్య భావాలు కలుగుతాయని దేవీభాగవతంలో చెప్పబడింది. అందుకే ఈ స్వరూపాన్ని సిద్దులు, యతులు ఎక్కువగా ఉపాసిస్తారు. ఈ దేవిని పూజించడం వలన మానసిక ఒత్తిళ్లు తొలగిపోతాయి. ద్విభుజురాలైన ఈ దేవి కుడిచేతిలో జపమాల, ఎడమచేతిలో కమండలాన్ని ధరించి ఉంటుంది.

**మయూరవాహనసేవ** ఈ ఉత్సవాలలో శ్రీ స్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా ఈ రోజు మయూరవాహనసేవ జరిపించబడుతుంది. ఈ వాహనసేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, మయూరవాహనంపై వేంచేపు చేయించి పూజాదికాలు చేయబడుతాయి. అనంతరం గ్రామోత్సవము జరిపించడుతుంది.













# ఆర్ సీఎం ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయ పోస్టులలో భర్తీలో జరిగిన అక్రమాల పై ఆర్జెడి శామ్యూల్ ను ఘెరావ్ చేసిన విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు



**కడప ఇంచార్జ్ సెప్టెంబర్ 23 పల్లె వెలుగు** గత నెల రోజులుగా ఆర్ సిఎం ఎయిడెడ్ పోస్టుల్లో ఒక చోట ఉపాధ్యాయలు విధులు నిర్వహించాల్సి ఉండగా మరో చోట విధులు నిర్వహిస్తున్నారని మతమార్పిడి ప్రోత్సహిస్తూ ఆర్.సి.యంలో కొనసాగుతున్న డిప్యూటీ జనరల్ మేనేజర్ ఫాదర్ జాన్సన్ చెట్టూరు, దయాసిస్ కోశాధికారి ఫాస్టర్ సంబటూరు సురేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ బాలరాజు,ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంబటూరు రవీంద్రబాబులు కలిసి మతమార్పిడులను ప్రోత్సహిస్తూ తప్పుడు సర్టిఫికెట్లు ఆధారంగా ఎంపికలు జరిగాయని వాటి పై సమగ్ర విచార చేపట్టాలని విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వివిధ రూపాలుగా ఆందోళన చేస్తుంటే జిల్లా విద్యాశాఖ అధికారులకు మరియు పాఠశాల విద్యాశాఖ ఆర్జెడికి తెలిసినా కూడా ఫిర్యాదు చేసిన కూడా స్పందించకపోవడం అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తూ మంగళవారం పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు నూతనంగా ఎన్నిక కాబడిన ఆర్.సి.యం ఎయిడెడ్ ఉపాధ్యాయల అక్రమ నియమాకాల జేఏసీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శామ్యూల్ వైఖరిని నిరసిస్తూ ఆర్జెడి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించి ఆర్జెడి శామ్యూల్ ను ఘెరావ్ చేశారు.ఈ సందర్భంగా ఆర్.సి.యం ఎయిడెడ్ ఉపాధ్యాయల అక్రమ నియమాకాల జేఏసీ చైర్మన్

**ఆర్ఎన్ రాజా, వైస్ చైర్మన్ ఎం.అంకన్న మాట్లాడుతూ..** గత విద్యాసంవత్సరం ఎయిడెడ్ పోస్టు నియమాకాలు జరిగాయిని, విద్యార్థులు లేని పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయించుకొని విద్యాశాఖ అధికారులు ఇచ్చిన నియామకాల్లో ఒక్కచోట విధులు నిర్వహించాల్సి ఉండగా మరోచోట దయాసిస్ యాజమాన్యం ఇచ్చిన ఉత్తర్వులు విధులు నిర్వహిస్తున్నారని అలాగే హిందూ మతం నుండి క్రైస్తవ మతంలోనికి మతమార్పిడి చేసి బోగస్ సర్టిఫికెట్లు సమర్పించి ఎయిడెడ్ ఉపాధ్యాయులుగా నియమించారన్నారు. అలాగే ప్రధానంగా ఆర్.సి.యంలో కొనసాగుతున్న డిప్యూటీ జనరల్ మేనేజర్ ఫాదర్ జాన్సన్ చెట్టూరు, దయాసిస్ కోశాధికారి ఫాస్టర్ సంబటూరు సురేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ బాలరాజు,ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంబటూరు రవీంద్రబాబులు కలిసి గతంలో ప్రస్తుతం పని చేస్తున్న విద్యాశాఖ అధికారులు పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్, డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డి, గత డీఈవోలు అనురాధ మీనాక్షిలు కోట్లాది రూపాయలుకు అక్రమాలకు పాల్పడ్డానున్నారు. దాదాపు ఎనిమిది కోట్లు ఆర్ సిఎం నీడెడ్ ఉపాధ్యాయుల నియమకాల విషయంలో ఆర్జెడి శ్యామల్ స్వయంగా దాదాపు కోట్లాది రూపాయల డబ్బులు తీసుకున్నారని ఆరోపణ ఉందన్నారు.స్వయంగా ఆర్.సి.యం యాజమాన్యమే ధ్రువకరించిందన్నారు. కావున ఆర్.సి.యం ఎయిడెడ్ పోస్టుల అక్రమాల విషయం పై సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులైన క్రిమినల్ కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జయవర్ధన్, భాస్కర్,డిఎంఓబులేసు,జగదీశ్, నాగరాజు,బందెల, ఓబులేసు,జయరాజు,జగన్ నాయక్ బయ్యన్న,సుధాకర్,సుబ్బారావు,ఎదురురు బాబు,మహేశ్వర, ఓబయ్య, రాజేంద్ర ప్రసాద్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఈ ఓ లోపాఇ కారి ఒప్పందాలపై విచారణ నిర్వహించాలి.

**- ఎదిర ప్రాథమిక కోన్నత పాఠశాలలో రెండు పోస్ట్ ల నియామకాలపై విచారణ నిర్వహించాలి.**

**- ఒకేరోజు సమయం లో సాయంత్రం లోగా దరఖాస్తులు ఎలా చేస్తారు.**

**- కాంగ్రెస్ నాయకులు బాలసాని వేణు సూటి ప్రశ్న**

**ములుగుజిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 పల్లె వెలుగు**

ములుగు జిల్లా వెంకటాపురం ఎం ఈ ఓ సత్యనారాయణ ఎదిర పాఠశాలలోని రెండు పోస్టులు నియామకానికి ముందుగానే ఒప్పందాలు చేసుకొని, మంగళవారం సెప్టెంబర్ 23 వ తేది ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 లోగా దరఖాస్తులు చేసుకోవాలని పత్రికా ప్రకటన జారీ చేశారని, మహిళలకు రిజర్వ్ అయిన ఈ రెండు పోస్టులు నిరుద్యోగ మహిళలు ఒక్కరోజులోనే దరఖాస్తు ఎలా చేసుకుంటారు అని మండల కాంగ్రెస్ నాయకులు బాలసాని వేణు పత్రికలకు విడుదల చేసిన, ఒక ప్రకటనలో సూటిగా ప్రశ్నించారు. వివరాలోకెళ్తే.. వెంకటాపురం మండల పరిధిలోని ఎదిర ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఇన్ స్ట్రక్టర్ పోస్ట్ తో పాటు ఆయా, పోస్ట్ ల భర్తీ కొరకు ఒకే రోజు సమయంలో, దరఖాస్తులు చేసుకోవాలని, సెప్టెంబర్ 23 తేదీ న పత్రికలలో ఎంఈఓ ప్రకటన ప్రచురితమయ్యాయి. చివరి తేదీ సెప్టెంబర్ 23 అని సాయంత్రం 5 గంటల వరకే అని ప్రకటించడం హేయమైన చర్య అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలసాని వేణు, నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తు కి సమయం కేవల ఒక్కరోజులోనే ముగింపు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారుమహిళలకు రిజర్వ్ అయిన ఈ రెండు పోస్టులు ను ఒప్పదం కుదుర్చుకుని, ముందుగానే అమ్ముకున్నారా ఏజెన్సీ ప్రాంతం కావడంతో, ఏదో ఫార్మాలిటీగా పేపర్ ప్రకటన ఇచ్చారా అని, ఇలాంటి ప్రకటనలు ఇచ్చి, నిరుద్యోగుల్ని మోసం చేస్తున్న, ఎం ఈ ఓ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ విషయం పై విచారణ నిర్వహించి, రెండు పోస్టుల భర్తీకి సమయం పెంచాలని, వెంకటాపురం ఎంఈఓ అవినీతిపై విచారణ నిర్వహించాలని, ములుగు జిల్లా కలెక్టర్ ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి కి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.



# అమ్మవారి శాలలో అమ్మవారిని దర్శించుకున్న డీఎస్పీ కే ప్రమోద్





**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 23 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. రెండవ రోజు అయిన మంగళవారం అమ్మవారు శ్రీ అన్నపూరా?దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని తమిళనాడు కు చెందిన అలంకార నిపుణులు సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో స్వరా?భరణాలతో అలంకరించి అలంకార మండపంలో కొలువు తీర్చారు. అమ్మవారిని ఆళ్లగడ్డ డిఎస్పి కే ప్రమోద్ పట్టణ సీఐ యుగంధర్ దర్శించుకున్న ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు స్థానిక అమ్మవారి శాల చేరుకున్న డీఎస్పీకే ప్రమోద్, సీఐ యుగంధర్ కు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ కుమార్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు స్వాగతం పలికారు. దసరా నవరాత్రి ఉత్సవాల గురించి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవి శెట్టి హరీష్ బాబు వివరించారు.

# మేడారం అభివృద్ధి ప్రణాళిక ను సీఎం ఖరారు చేశారు



## జై సమ్మక్క సారలమ్మ తల్లి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలి మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 (పల్లె వెలుగు** మేడారం జాతర అంటేనే మరో వెయ్యేళ్ళ పాటు మన దేవతల కీర్తి నిలిచిపోయేలా అభివ ృద్ధి పనులు చేపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క

**ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ** మేడారం అభివ ృద్ధి కోసం ఇప్పటివరకు చరిత్రలో కూడా ఏ ముఖ్యమంత్రి కూడా ఇక్కడికి రాలేదు అని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసి ఆచారాలు సాంప్రదాయాల ప్రకారం నిర్మాణాలు చేపట్టేందుకు స్వయంగా రేవంత్ రెడ్డి ఇక్కడికి రావడం ఈ ప్రాంత ప్రజల అద ృష్టంగా భావించామని,సమ్మక్క సారలమ్మ తల్లుల త్యాగాలు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా మేడారం అభివృద్ధి ప్రణాళిక ను సీఎం ఖరారు చేశారు ఈరోజు నా జన్మ ధన్యమైన రోజు అని ఉద్వేగనపూరితంగా మాట్లాడారు.అధికార హోదాలో మేడారం జాతరను నిర్వహించుకునే అవకాశం కల్పించాలని ఆ తల్లులకు మొక్కుకున్న అని,ఆ తల్లుల దీవెనతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. నాకు మంత్రిగా సేవ చేసే అవకాశం అద ృష్టం.దక్కింది వెయ్యేళ్ల పాటు మేడారం కీర్తి నిలిచిపోయేలా అభివ ృద్ధి చేపట్టాలని సీఎంకు విజ్ఞప్తి చేయాలనుకున్న కానీ నేను అడగకముందే సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ముందుకు వచ్చి మేడారం గుడిని అభివ ృద్ధి చేస్తామని చెప్పారు అని సీతక్క అన్నారు.అడగగానే అభివ ృద్ధి పనులకు అనుమతులు ఇచ్చారు.ఇంతకంటే గొప్ప అవకాశము, అద ృష్టము మరొకటి ఉండదుసమ్మక్క సారలమ్మ గుడి బాగుంటే ప్రజలంతా బాగుంటారు.మన దేవతలు సమ్మక్క సారలమ్మ తల్లుల దీవెన సకల జనుల మీద ఉంటుంది. అని అదే సంకల్పంతో రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ గా ఇక్కడినుంచి పాదయాత్ర మొదలుపెట్టారు తల్లుల దీవెనలతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు అని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హోదాలో సమ్మక్క సారలమ్మ ఆలయ అభివ ృద్ధి కోసం సీఎం రావడం ఇక్కడి ప్రజల అద ృష్టం గా భావిస్తున్నామని, ప్రభుత్వం చేపట్టిన అభివ ృద్ధి పనులకు ఇక్కడి ప్రజలంతా సహకరించి ఆశీర్వదించాలని మంత్రి సీతక్క ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# దసరా సెలవులకు ఊరికి వెళ్తున్నారా

## మల్కాజిగిరి సీఐ సత్యనారయణ



**మల్కాజిగిరి పల్లె వెలుగు 23** మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు. తెలియజేస్తూ దొంగతనాల నివారణ గురించి మా పోలీస్ స్టేషన్ తరఫున కొన్ని ముఖ్య సూచనలు. పండగకు ఊరు వెళ్ళేటప్పుడు ఇంట్లో ఎలాంటి విలువైన వస్తువులు అనగా బంగారం, వెండి వస్తువులు మరియు నగదు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంట్లో ఉంచరాదు. సాధ్యమైనంత వరకు బ్యాంకు లాకర్లలో ఉంచడం గాని వెంట తీసుకు వెళ్ళడం గానీ చేయవలెను మీ ఇంటి మెయిన్ డోర్ కి తాళం వేసి కర్టెన్ ను అడ్డుగా ఉంచవలెను మరియు ఇంట్లో లైట్ వేసి, వరండాలో బట్టలు ఆరేసి ఉంచగలరు పాలవారికి, పేపర్ వేసే వారికి వద్దని చెప్పగలరు. ఇరుగుపొరుగు వారికి ఇంటిని చూస్తూ ఉండమని చెప్పండి. పండుగలకు ఊరు వెళుతున్నప్పుడు బస్సులు ఎక్కే క్రమంలో, దిగే క్రమంలో మరియు బస్సులలో బ్యాగులు లో నుంచి, జేబులో నుండి విలువైన వస్తువులను దొంగిలించే ప్రమాదం ఉన్నది కావున జాగ్రత్త వహించగలరు మీ ద్విచక్ర వాహనాలకు %ష్టవవశ్రీ% లాక్ వేసి పార్కు చేయగలరు. మీరు ఒకవేళ ఊరు వెళ్తే అట్టి విషయాన్ని పోలీస్ స్టేషన్ లో తెలపగలరు. మీ ఇంటికి మరియు మీ మీ నేరేడ్మెట్ పోలీస్ కాలనిలో కెమెరాలు ఏర్పాటు చేసుకోగలరు పై జాగ్రత్తలను పాటించి దొంగతనాల నివారణలో పాలుపంచుకోగలరు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com